# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 22, సెప్టెంబర్ 2023 16 పేజీలు


## రైతులకు నూతనంగా రుణాలు అందజేయాలి




16లో...



2లో...

### చదువుతో పాటు క్రీడలు ఉంటేనే విద్యార్థులు

## మానసికంగా రాణిస్తారు

**ఉన్నత వర్గాల వారికే పరిమితమైన విద్యను నేడు బీసీలకు ఉచితంగా అందిస్తున్నాం**

**దేశం మొత్తం నేడు తెలంగాణ వైపు చూస్తోంది**

**రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్**

**కరీంనగర్ ప్రభాతవార్త:** విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు భాగం కావాలని, శారీరకంగా బాగుంటేనే పిల్లలు మానసికంగా రాణిస్తారని స్పోర్ట్స్ మీట్ ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతి బాపులే పాఠశాలలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కేజీ నుండి పీజీ వరకు విద్యను ఒకే చోట అందించాలనే ఉద్దేశంతో కేసీఆర్ గురుకులాలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని అన్నారు.

## పోటా పోటీగా

# కాంగ్రెస్ - బిఆర్ఎస్

2 లో..

**రామగుండంలో ప్రచార హోరు**

**తయారవుతున్న ఇండిపెండెంట్‌లు**

**సందిగ్ధంలో బిజెపి**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం అసెంబ్లీ నియోజక వర్గంలో ఎన్నికల ప్రచారం మొదలైంది. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు పోటాపోటీగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నియోజక వర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి ప్రచారంలో ముందు ఉన్నట్టు కనిపిస్తుంది. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 50 డివిజన్లతోపాటు అన్ని సింగరేణి కాలరీస్ బొగ్గు గనుల వద్ద గ్రామ గ్రామాన పెద్ద పెద్ద హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్, రంగు రంగులతో నింపివేశారు. ఇప్పటి వరకు ఎన్నికల ప్రచారంలో అధికార పార్టీ ముందు వరుసలో ఉంది.. ఇక ఆచూఇ తూచి అడుగులు వేస్తున్న కాంగ్రెస్ జిల్లా జిల్లా కమిటీ అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ రామగుండం నియోజక వర్గంలో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని యాబై డివిజన్లలో ఇల్లు ఇల్లు తిరిగి ప్రతీ కుటుంబం పెద్ద మనిషితో మాట్లాడుతూ ఈ సారి నేను వస్తున్నాను.. మీరంతా నన్ను ఆశీర్వదించాలని కోరుతున్నారు.



2 లో..

### అదనంగా ఇస్తేనే

## మీ (కు) సేవ

**సర్కారు విధించిన నిబంధనలకు చెల్లుచీటి**

**మీసేవ కేంద్రాల్లో అడ్డగోలు దోపిడి**

**చేతి చమురు వదిలించుకుంటున్న రైతులు, వినియోగదారులు**

**అధిక దోపిడిపై పట్టించుకోని అధికారులు**

**దోపిడిని అరికట్టాలని కోరుతున్న డివిజన్ ప్రజలు**

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వివిధ రకాల సేవలందించడానికి ప్రభుత్వం ఎంతో ఉన్నత ఆశయంతో చేపట్టిన మీ సేవ కేంద్రాలు దోపిడికి అడ్డాలుగా మారాయి. మీ సేవ నిర్వహకులు ఇష్టం వచ్చినట్లు ప్రజలు, విద్యార్థులు, రైతుల నుండి అడ్డగోలుగా దోచుకుంటున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ఫీజుల కంటే అధికంగా వసూలు చేస్తూ లాభాలు గడిస్తున్నారు. అడ్డగోలుగా అక్రమ వసూళ్ళు... మీ సేవ కేంద్రాల నిర్వహకులు తమ వద్దకు వచ్చే వినియోగదారుల నుండి ప్రభుత్వ నిబంధనలకు విరూద్దంగా అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాలకు దరఖాస్తులు చేసుకోవడానికి అవకాశం కల్పించింది.




### ఏరియర్స్ చెల్లింపునకు రూ. 1,450 కోట్ల కేటాయింపు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఉద్యోగులకు 11వ వేజ్‌బోర్డు ఏరియర్స్ రూ.1450 కోట్లు యాజమాన్యం విడుదల చేసింది. సంస్థ సిఅండ్ ఎండి ఎన్.శ్రీధర్ ఆదేశాల మేరకు డైరెక్టర్ ఎన్.బలరాం సింగరేణి భవన్ నుంచి గురువారం ఆన్‌లైన్ ద్వారా ఏరియర్స్ విడుదల చేశారు.

2లో...

### మాతృసేవా కార్యక్రమాన్ని

## సమర్ధవంతంగా అమలు చేయాలి

2 లో..

**పేషేంట్లకు మెరుగైన చికిత్సలు అందించడంలో ఆలసత్వం చేస్తే చర్యలు తప్పవు**

**ఔట్ పేషెంట్ కౌంటర్ వద్ద ఎలక్ట్రానిక్ టోకెన్ సిస్టం ఏర్పాటు చేయాలి**

**జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:** చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలకు ఉపయోగకరంగా ఉండేలా ఏర్పాటు చేసిన మాతృసేవా కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని, గర్భిణీ స్త్రీలు ఆసుపత్రికి వచ్చినప్పటి నుంచి తిరిగి బయటకు వెళ్ళేంతవరకు మాతృసేవా సిబ్బంది వారి వెంటే ఉంటూ సూచనలు చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు.



# పోటా పోటీగా కాంగ్రెస్ - బిఆర్ఎస్






మొదటి పేజీ తరువాయి..

ప్రతి యువకున్ని కోరుతున్నారు. ఈ సారి నేను రామగుండం ఎమ్మెల్యేగా గెలుపొందితే ఆ గెలుపు మాలాంటి యువకులకు నా గెలుపు అంకితం చేస్తానని యూత్ దగ్గర ప్రామిస్ చేస్తున్నారు. ఇలా ప్రతీ ఒక్కరితోపాటు గ్రామ గ్రామాన ప్రతీ రైతులకు బీమా పథకంతోపాటు రుణ మాఫీ ఇలా ఇటీవల సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు ప్రజలకు అందజేస్తానని చెబుతున్నారు. మొత్తం మీద రాజ్‌ఠాకూర్ రామగుండం నియోజక వర్గంలో ప్రతీ మనిషిని కలిసే ప్రయత్నం చేస్తున్నారు. వీరిద్దరూ బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజలలో ఎన్నికల ప్రచారం సాగిస్తున్నారు. ఇక మూడవది బిజెపి. రామగుండం నుంచి బిజెపి అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ పోటీ చేస్తున్నారన్న వార్తలు వస్తున్నాయి. అయితే ఆయన ఇప్పటి వరకు ఒక క్లారిటీతో లేరని, ప్రజలలో ప్రచారం జరుగుతుంది. ఆయన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి కూడా పోటీ చేస్తారన్న వార్తలు వస్తున్నాయి. అలాంటి ప్రచారం కూడా జరుగుతుంది. ఆయన కుమారుని ఇంట్లో ఒక శుభకార్యం జరిగితే అక్కడికి వెళ్లి వచ్చిన తరువాత ఏదో ఒక క్లారిటీ తెస్తారన్న సమాచారం కూడా ప్రచారంలో ఉంది. అయితే ఆయన కుమారుని ఇంట్లో ఫంక్షన్‌కు వెళ్లి వచ్చి కూడా రోజులు గడుస్తున్నాయి. సోమారపు సత్యనారాయణ ఇంకా ఆయన ఏ విధమైన స్పష్టత ఇవ్వకపోవడం పట్ల పలువురు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రామగుండం నియోజక వర్గంలో రెండు జాతీయ పార్టీలతోపాటు భాజాపా అభ్యర్థి అందరూ అనుకున్నట్లుగా సందిగ్దంలో ఉన్నప్పటికీ మరో జాతీయ పార్టీ అయిన బహుజన సమాజ్ పార్టీ తెలుగుదేశం పార్టీతోపాటు మరో ఇద్దరు ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులుగా ఎన్నికలలో పోటీ చేయడానికి సిద్ధం అవుతుంటే ఇక్కడి పాలకుర్తి జడ్పిటిసి, బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు కందుల సంధ్యారాణి కూడా ఈ సారి స్వతంత్ర అభ్యర్థిగా పోటీకి సిద్ధమని సంకేతాలు ఇస్తుంది. ఇక స్వతంత్ర అభ్యర్థిగా సంధ్యారాణి బరిలోకి దిగితే రామగుండం చరిత్రలో తొలి మహిళా అభ్యర్థిగా చరిత్రకు ఎక్కే అవకాశాలు కూడా ఉన్నాయి. మొత్తం మీద ఈ సారి రామగుండంలో రణ రంగంలాగే ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# అదనంగా ఇస్తేనే మీ(కు)సేవ

మొదటి పేజీ తరువాయి..

ఇదే అదునుగా భావించిన కొందరు మీ సేవ కేంద్ర నిర్వాహకులు అక్రమాలకు పాల్పడుతున్నారు. ఒక్కో దరఖాస్తుకు రూ.45 కాగా అప్లికేషన్ పేరుతో రూ.100 నుండి రూ.200 దాకా అదనంగా వసూలు చేస్తున్నారు. అంతే కాకుండా జిరాక్స్‌ల కోసం అదనంగా చార్జీలు వేస్తూ రైతులను, వినియోగదారుల నుండి ఇష్టం వచ్చినట్లు దోచుకుంటున్నారు. ఇదేమని అడిగితే అంత మా ఇష్టం దిక్కున్నచోట చెప్పుకోమంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు.

**దాదాపు అన్ని 'మీ సేవ' కేంద్రాల్లోనూ ఇదే పరిస్థితి...** డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో గల మీ సేవ కేంద్రాల్లో దాదాపు ఇదే పరిస్థితి నెలకొంది. మెట్‌పల్లి డివిజన్‌లోని ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, మెట్‌పల్లి మండలాల్లో మొత్తం...మీ సేవ కేంద్రాలు ఉన్నాయి. ఇబ్రహీంపట్నం మండల పరిధిలలోని కేంద్రాల్లో కూడా నిర్వాహకులు ఇష్టానుసారంగా రైతుల నుండి అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. ఇటీవల అనాధికారికంగా ఏర్పాటు చేసిన మీ సేవ కేంద్రాల నిర్వాహకులు ఆధార్‌కార్డు అప్‌డేట్ కోసం రైతుల నుండి రూ.100 నుండి 150వరకు వసూలు చేస్తున్నారు. కుల ఆదాయ ధృవీకరణ పత్రాల కోసం విద్యార్థుల నుండి పెద్ద మొత్తంలో వసూలు చేస్తున్నారు. మీ సేవ కేంద్రాల ద్వారా అందించే ధృవీకరణపత్రాలకు నిర్వాహకులు ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల పట్టికను కేంద్రంలో ఉంచాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా ఇక్కడ కేంద్రాల నిర్వాహకులు ప్రవర్తిస్తున్నారాని పలువురు ఆరోపణలుచేస్తున్నారు.

**అధిక దోపిడీపై పట్టించుకోని అధికారులు...** రెవెన్యూ పరిధిలో ఉండే మీ సేవ కేంద్రాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాల్సిన అధికారులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. మీ సేవ కేంద్రాల్లో అందిస్తున్న సేవలను ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు ప్రజలకు అందుతున్న సేవలపై ఆరా తీయాల్సిన అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. ఒక్కో దరఖాస్తుకు ఎంత వసూలు చేస్తున్నారన్న విషయంపై అధికారులకు సరైన అవగాహన లేకుండా వ్యవహరించడం ఇందుకు నిదర్శనం. ఇప్పటికైనా సంబంధితాధికారులు స్పందించి మీ సేవ కేంద్రాల్లో జరుగుతున్న దోపిడిని అరికట్టి ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# మాతృసేవా కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలి

మొదటి పేజీ తరువాయి..

గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి మాతృసేవా కార్యక్రమం అమలు తీరును, వెయిటింగ్ ఏరియా, ల్యాబ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు ఉపయోగకరంగా ఉండేందుకే ప్రత్యేకంగా మాతృసేవా క్యాక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే సంస్థాగత ప్రసవాలు చేయడం, మొదటి కాన్పులో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించడం వల్ల పేద ప్రజలపై ఆర్థిక భారం పడకుండ చూడాలన్నది ప్రధాన లక్ష్యంగా ఈ పైలెట్ ప్రాజెక్టను చేపట్టినట్లు కలెక్టర్ వివరించారు. గర్భిణీలు రాగానే వారిని ప్రేమ పూర్వకంగా రిసీవ్ చేసుకోవాలని వచ్చినప్పటి నుంచి తిరిగి వెళ్లే వరకు వారి వెన్నంటి ఉంటూ వారికి కావాల్సిన ఇన్ పేషేంట్, అవుట్ పేషంట్ సేవలను అందించాలని తెలిపారు. ఔట్ పేషేంట్ కౌంటర్ వదనద పేషేంట్లకు ఇబ్బందులు లేకండ ఉండేందుకు ఎలక్ట్రానిక్ టోకెన్ సిస్టంను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. గర్భిణీలు వేచి ఉండే ప్రదేశం ఇరుకుగా ఉందని దీనిని మరింత విస్తరించాలని పేర్కొన్నారు. ల్యాబ్‌లో శాంపిల్ కలెక్షన్ చేసుకున్న తరువాత రిపోర్టులు అందించేందుకు ఆక్సిజన్ ప్లాంట్ వైపు తాత్కాలికంగా షెడ్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని వార్డుల్లో లైటింగ్‌ను పెంచాలని లైటింగ్‌తో కూడిన సూచిక బోర్డులను అమర్చాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే పేషేంట్లకు మెరుగైన చికిత్స అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు. ఈ తనిఖీలో ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ మురళీధర్‌రావు, మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ తదితరులున్నారు.




## చదువుతో పాటు క్రీడలు ఉంటేనే
# విద్యార్థులు మానసికంగా రాణిస్తారు




మొదటి పేజీ తరువాయి..

ఆనాడు చదువు అంటే కేవలం ఉన్నత వర్గాల వారికే పరిమితం అనే పరిస్థితి ఉండేదని, బీసీలు కేవలం కుల వృత్తులు చేసుకొని బతకాలని అనే వారని, కానీ నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో బీసీలు అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని అన్ని వసతులు కల్పించి విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాక ముందు ఉమ్మడి రాష్ట్రంలో కేవలం 19 పాఠశాలలు మాత్రమే ఉంటే, నేడు స్వరాష్ట్రంలో కేసీఆర్ 337 పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే ఉన్న కళాశాలలో పాటు మరో 33 డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విద్య అంటే బీసీ బిడ్డలు వెనుకబడిన పరిస్థితి నుండి ఉన్నత వర్గాల వారిని మించి ఫలితాలు వచ్చే పరిస్థితికి రావడాన్ని చూసి బీసీ బిడ్డగా గర్విస్తున్నాను అని అన్నారు. దేశం మొత్తం నేడు తెలంగాణ వైపు చూస్తోందని, కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలు నిజం చేయాలని, రాష్ట్రానికి తల్లిదండ్రులకు గొప్ప పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ శాసనసభ్యులు రసమయి బాలకిషన్, జిల్లా కలెక్టర్ గోపి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డ వేణి మధు, ఎంజేపీ స్కూల్స్ డిప్యూటీ కమిషనర్ తిరుపతి, ఎంపీపీ కేతిరెడ్డి వనిత, ప్రిన్సిపాల్ విమల తదితరులు పాల్గొన్నారు.

## ఏరియర్స్ చెల్లింపునకు
# రూ. 1450 కోట్ల కేటాయింపు

మొదటి పేజీ తరువాయి..




ఈమేరకు కార్మికుల బ్యాంక్ ఖాతాల్లో జమా చేశారు. త్వరలో దసరా, దీపావళి బోనస్‌ల చెల్లింపునకు సింగరేణి సంసిద్ధంగా ఉన్నట్లు డైరెక్టర్ తెలిపారు. ప్రస్తుతం 39,413 మంది ఉద్యోగులకు మొత్తం 1450 కోట్లు వారి ఖాతాల్లో జమా చేయడం జరిగిందని, దీంతో సగటున ఒక్కో కార్మికుడికి మూడు లక్షల డబ్బై వేల రూపాయలు ఏరియర్స్ రానుందని తెలిపారు. కార్యక్రమంలో జిఎం కో ఆర్డినేషన్ ఎం.సురేష్‌తోపాటు తదితరులున్నారు.

## ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను
# కలిసిన పలువురు కుల సంఘ నాయకులు

**జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త :** జగిత్యాల పట్టణ 10వ వార్డు లింగంపేట నుండి కాంగ్రెస్‌పార్టీకి చెందిన 15 మంది మహిళలు బిఆర్ఎస్ నాయకులు ఉదయ్,కౌన్సిలర్ సిరికొండ భారతిజయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.జగిత్యాల రూరల్ మండలం ధర్మారం గ్రామానికి చెందిన కురుమ సంఘం కార్యకర్త సభ్యులు ఎమ్మెల్యే క్వార్టర్‌లో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను కలిసి గ్రామంలోని బీరయ్య ఆలయంలో బోర్ మోటర్,ప్రహరీ గోడకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రూ.2.5 లక్షల నిధులు సత్వరమే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.జగిత్యాల జిల్లా స్వర్ణకార సంఘం కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యేను ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కలిసి స్వర్ణకార సంఘానికి జిల్లా కేంద్రంలో ఒక ఎకరం స్థలం కేటాయించాలని వినతిపత్రాన్ని అందజేశారు. జగిత్యాల రూరల్ మండల కల్లెడ గ్రామానికి చెందిన 200 మంది నాయకులు, యువకులు గ్రామానికి చెందిన మైనార్టీ,వడ్డెర,విశ్వబ్రాహ్మణ,ఎస్సీ,రజక సంఘాల కార్యవర్గ సభ్యులు,యూత్ సభ్యులు కల్లెడ ప్యాక్స్ చైర్మన్ సందీప్‌రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలోచేరగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహేశ్వర రావు,ఎంపిటిసి పరశురామ్‌గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షులు తిరుపతిరెడ్డి,నాయకులు,హరికిషన్‌రావు,రాజన్న,అంజి,మంచాల రాజు, శ్రీనివాస్, రాజేశం,రమేష్,మెండే లక్ష్మణ్,మొగిలి,నాయకులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఓట్లు వేస్తే కూలీలుగా మిగిలిపోవాల్సిందే

**- పెద్దపల్లి ఇంచార్జీ దాసరి ఉష**

ఓదెల, ప్రభాత వార్త:



బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఓట్లు వేస్తే కూలీలుగా మిగిలిపోవాల్సిందేనని పెద్దపల్లి ఇంచార్జీ దాసరి ఉష తెలిపారు. ఓదెల మండలంలోని అబ్బిడిపల్లి, లంబాడి తండా, నాంసానిపల్లి గ్రామాలలో 42వ రోజు మన ఊరు - మన ఉష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జీ దాసరి ఉష హాజరై ఇంటింటికి ప్రచారం నిర్వహించి అబ్బిడిపల్లి గ్రామంలో బిఎస్పి జెండా ఆవిష్కరించారు. నాంసానిపల్లి గ్రామంలో ఉష ఇంటింటికి కార్యక్రమాన్ని చేపడుతుండగా వారికి మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం దాసరి ఉష మాట్లాడుతూ.... బిఆర్ఎస్ పాలనలో అబ్బిడిపల్లి గ్రామం పథకాలను నోచుకోలేదని అన్నారు. ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గత తొమ్మిది సంవత్సరాల కింద అబ్బిడిపల్లి నుండి కొమిర, పందిల్ల, మల్లిఖార్జునస్వామి ఆలయం వరకు రోడ్ల నిర్మాణం చేస్తా ఇచ్చిన హామీలు, హామీలు గానే మిగిలిపోయాయన్నారు. అబ్బిడిపల్లి గ్రామ ప్రైమరీ పాఠశాలను గ్రామపంచాయతీగా మార్చిన ఘనత మన ఎమ్మెల్యే దేనని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా మళ్ళీ ఓట్ల కోసం రాజకీయాలు చేస్తున్నారని, బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఓట్లు వేస్తే తిరిగి మనం కూలీలుగా మిగిలిపో వాల్సిందేనని అన్నారు. అబ్బిడిపల్లి గ్రామంలో కనీసం స్ట్రీట్ లైట్లు లేవని, ఎంతో మంది పెన్షన్లకు అర్హులైన వారికి పెన్షన్ అందడం లేదన్నారు. లంబాడితండా గ్రామంలో కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి వారు కలలు కన్నా బహుజన రాజ్యాన్ని బహుజన్ సమాజ్ పార్టీతో సహకారం చేస్తాం అన్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో బహుజనుల రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆరు లక్షల మందికి కుటీర పరిశ్రమతో మహిళలు తల ఎత్తుకునేలా చేసిన ఘనత బహుజనులదేనని, రాష్ట్రంలో బహుజనుల రాజ్యం రావడానికి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎంతో కృషి చేస్తున్నారని, మహిళా అంటే ఒక శక్తి అని చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ అమలు అయ్యిందని, దీనిని మహిళలు సాధించుకున్న ఘనతేనని, ఒక మహిళ గా మీ ముందుకు వచ్చిన నన్ను మీరు అందరూ ఆదరించి నన్ను గెలిపించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి జిల్లా మహిళా కన్వీనర్ పూరెల్ల స్వప్న గౌడ్, బిఎస్పి పెద్దపల్లి నియోజకవర్గ కోశాధికారి ఎండి. రియాజ్, ఓదెల మండల మహిళ కో కన్వీనర్ మేకల శోభ, ఓదెల మండల బిఎస్పి నాయకులు కళ్యాణం మహేష్, రాచర్ల నవీన్, బంద నిఖిల్, సాతూరి రాజేశం, బీరం రవి, మటూరి రవి, బోయ సది, రామిళ్ళ అభి, స్థానికులు జిక్కిరి సంపత్, మాజీ వార్డు మెంబర్ మల్లవేని మల్లేష్, ముదిరాజ్ సంఘం డైరెక్టర్ మల్లవేని క్రాంతి కుమార్, యువకులు మల్లవేని సరోజన, భాగ్య, జింకిరి కోమల, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వైన్స్‌షాప్‌లలో దొంగతనాలను ఛేదించిన పోలీసులు

**- దుకాణాదారులు సీసీ కెమేరాలను ఏర్పాటు చేసుకోవాలి**

**..హుజురాబాద్ ఏసిపి జీవన్‌రెడ్డి**

ప్రభాతవార్త, ఇల్లందకుంటః

ఇల్లందకుంట మండలంలో ఈనెల 13న మారుతీ వైన్స్, సిరి వైన్స్‌లలో దొంగతనాలకు పాల్పడ్డ అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను గురువారం పట్టుకున్నట్లు హుజురాబాద్ ఏసిపి జీవన్‌రెడ్డి తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరు చేసిన దొంగతనాలను వివరించారు. వీరు ఈనెల 8న జమ్మికుంట మండలంలోని నాగంపేట వైన్స్‌లో గొడ్డలి సహాయంతో వెనుక నుండి దోర్ పగులగొట్టి లోపలికి ప్రవేశించి కౌంటర్‌లోఉన్న డబ్బులను దొంగిలించడమే కాకుండా, మందు బాటిల్స్‌లను కూడా ఎత్తుకెళ్లారని తెలిపారు. అదేవిధంగా ఈనెల 13న జమ్మికుంట మండలంలోని సిరి వైన్స్‌లో కూడా దొంగతనం చేసి మందు బాటిళ్లను, నగదును దొంగిలించారని, అలాగే ఇల్లందకుంట మండలంలో సుమారు రాత్రి 12 గంటల సమయంలో మారుతీ వైన్స్‌లో దొంగతనానికి పాల్పడి రూ.55,000లను, ఉదయం 3.30 ప్రాంతంలో సాయి వైన్స్‌లో రూ.26000 దొంగతనం చేశారన్నారు. ఈ నాలుగు వైన్స్‌లలో కొద్ది తేడాతో దొంగతనాలు జరగడంతో జిల్లా సీపి సుబ్బారాయుడు ఆదేశాల మేరకు జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్, ఇల్లందకుంట ఎస్ఐ రాజ్‌కుమార్‌లు కేసును ఛాలెంజ్ తీసుకొని సీసీ కెమేరాల ద్వారా దర్యాప్తు చేసి గురువారం ఈ నాలుగు వైన్స్‌లలో దొంగతనాలకు పాల్పడ్డ అంతర్‌జిల్లా దొంగల ముఠాను సభ్యులను అరెస్ట్ చేశామని తెలిపారు. వీరిలో భూపాల్ జిల్లా టేకుమట్ల మండలం గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన బండారి అరవింద్, ఓసాయిలు ఇద్దరూ కూడా అంతర్ రాష్ట్ర దొంగల ముఠా సభ్యులని, చెడు వ్యసనాలకు బానిసై జల్సాలకు అలవాటు పడి దొంగతనాలు చేసేవారన్నారు. వీరు బైక్‌పై వచ్చి వెంట తెచ్చుకున్న గొడ్డలి సాయంతో దొంగతనాలు చేసేవారన్నారు. అనంతరం వీరి



నుండి దొంగతనానికి ఉపయోగించిన పల్సర్ బైక్‌ను, దొంగిలించిన రూ.93,000 నగదును, 4 ఫుల్ బాటిల్స్‌లను స్వాధీనం చేసినట్లు తెలిపారు. తక్కువ సమయంలో ఎంతో నైపుణ్యతను ప్రదర్శించి ఈ కేసును చాలెంజ్‌గా తీసుకొని ఛేదించిన రూరల్ సీఐ కిషోర్, ఇల్లందకుంట ఎస్ఐ రాజ్ కుమార్‌లతో పాటు వీరికి సహకరించిన వీణవంక హెడ్ కానిస్టేబుల్ విష్ణు, అశోక్ హెడ్ కానిస్టేబుల్‌ను, రమేష్ హోంగార్డ్‌ను, భాషా, అనిల్ పీసిలను సీపి సుబ్బారాయుడు అభినందించారని, వీరికి రివార్డ్‌లను కూడా ఇస్తామని దాదాపు మొత్తం ప్రాపర్టీని రికవరీ చేశామని ఏసీపి జీవన్ రెడ్డి తెలిపారు.

# ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



నారీశక్తి వందన్ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో బిజెపి పార్టీ మండలాధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాని మోడీ చిత్రపటానికి గురువారం పాలాభిషేకం చేశారు. ఈమేరకు మండలాధ్యక్షుడు మాట్లాడుతూ అనేక సం.ల నుండి మహిళ రిజర్వేషన్ గురించి ప్రయత్నాలు జరిగినప్పటికి అది కార్యరూపం దాల్చలేదని ఇప్పటి వరకు దేశాన్ని పాలించిన అన్ని రాజకీయ పార్టీలు మహిళలకు కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే భావించాయని కానీ మోడీ ప్రభుత్వంకు మహిళలపై ఉన్న చిత్తశుద్ధితో మహిళ రిజర్వేషన్ బిల్లును ఆమోదించడం శుభ పరిణామంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బోగ వందన గంగాధర్, డబ్బా రమేష్, దువ్వ శ్రీనివాస్, సురేష్, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బుర్ర శ్రీనివాస్

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన బుర్ర శ్రీనివాస్‌ను మండల బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమిస్తూ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నాగుల కనుకయ్య ప్రకటించినట్లు తెలిపారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ నియామకపు పత్రాన్ని గురువారం రోజున అందజేశారు. గీకురు రవీందర్ మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నాయకత్వంలో బీసీల హక్కుల సాధన కోసం, బీసీల అభ్యున్నతి కోసం కృషి చేస్తామని అన్నారు. నూతనంగా ఎన్నికైన వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ మాట్లాడుతూ తన మీద ఉన్న నమ్మకంతో నియామకానికి, ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపాడు. మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి, నాయకులు భాస్కర్, తిరుపతి, దశరథం, అంజయ్య, కరుణాకర్ పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# కాకతీయ కాలువలో న్యాయవాది గల్లంతు.

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

దిగువ మానేరు జలాశయం కాకాతీయకాలువలో కరీంనగర్ హౌసింగ్ బోర్డు కాలనీ చెందిన న్యాయవాది వేణుగోపాల్ రావు(43)గల్లంతయ్యాడని ఎల్ యం డి పోలీసులు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు ఇంటి నుండి బయటకు వెళ్ళారని కుటుంబ సభ్యులు తెలిపారు.అతని కోసం గాలించగా గురువారం కాకతీయ కెనాల్ వద్ద ద్విచక్రవాహనం కనిపించింది.దీంతో కాలువలో గల్లంతయి ఉంటాడని గాలింపు చేపట్టారు.కెనాల్‌లో నీటి ప్రవాహం ఎక్కుగా ఉండడంతో గాలింపుకు అంతరాయం కలుగుతుంది.ఎస్సా రెస్పీ సిబ్బంది నీటిని నిలువు చేసి గాలిస్తున్నారు.

# చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

గంభీరావుపేట ప్రభాతవార్త



చేపల వేటకు వెళ్లి ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని నాగంపేట గ్రామానికి చెందిన బొంది రాజయ్య (58) గురువారం తెల్లవారుజామున సింగసముద్రంలోకి చేపలు పట్టడానికి వెళ్లాడు ప్రమాదవశాత్తు సింగసముద్రంలో గల్లంతయ్యాడు. సింగసముద్రంలో గజ ఈతగాళ్లతో తీవ్రస్థాయిలో గాలించగా సాయంత్రం రాజయ్య మృత దేహం లభించింది. మృతుడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. పంచామ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు.

# కారు అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో మహిళకు తీవ్రగాయాలు

చిగురుమామిడి, ప్రభాతవార్త

కారు అదుపుతప్పి సుందరగిరి గ్రామ శివారులో బోల్తా పడిన ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలైన సంఘటన గురువారం రోజున జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ నుండి హుస్నాబాద్‌కు వెళ్తున్న టీఎస్ 02 ఈయూ 5396 నెంబర్ గల కారు సుందరగిరి గ్రామ పెద్దమ్మతల్లి ఆలయ సమీప దూరంలో అదుపుతప్పి బోల్తా పడి రోడ్డు కిందకు దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న కె రాజ్యలక్ష్మి అను మహిళ తీవ్రంగా గాయపడ్డారు. రాజ్యలక్ష్మి హుస్నాబాద్ ప్రభుత్వ కళాశాలలో లెక్చరర్ పనిచేస్తున్నట్లు, 108 అంబులెన్స్ సహాయంతో కరీంనగర్‌లోని ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి తరలించినట్లు 108 వాహన సిబ్బంది, పైలెట్ ముక్కెర సదానందం, ఎమర్జెన్సీ టెక్నిషియన్ నూనె నగేష్‌లు తెలిపారు.

# నిమజ్జనం సమయంలో డిజెలు నిషేదం

**- పోత్కపల్లి ఎస్ఐ శ్రీధర్**

ఓదెల, ప్రభాత వార్త:



వినాయక నిమజ్జనం సమయంలో డిజె లు నిషేదమని పోత్కపల్లి ఎస్. ఎస్ఐ శ్రీధర్ తెలిపారు. గురువారం రామ గుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో గల పోత్కపల్లి పోలీస్ స్టేషన్ కు సంబం ధించిన వివిధ గ్రామాల్లో గల డిజే ఆపరే టర్లను పిలిపించి పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ నిర్వహించారు. అంతేకాకుండా వినాయక చవితి నిమజ్జనానికి ఎవరు కూడా డిజే బాక్స్‌లను పెట్టకూడదని ఎస్ఐ తెలిపారు. నిబంధనలను ఎవరైనా ఉల్లంఘించితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయని తెలిపారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ కి కొవ్వొత్తులతో ఘన నివాళులు

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ తొలితరం ఉద్యమనాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... స్వరాష్ట్రం కోసం పరితపించిన తెలంగాణ వాది అని, నిబద్ధత కలిగిన రాజకీయ వేత్త, స్వాతంత్ర్య సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని వారన్నారు. సామ రాజేందర్, పల్లపు కొమురయ్య, అమ్ముల శంకర్, జిగురు రాజేందర్, మామిడిశెట్టి శంకరయ్య, సిరిశాటి సారయ్య, పెండం చెరాలు, పిట్టల రవి, బావు కుమార్, కర్క మోహన్ రెడ్డి, చిలుక రవి, ఎల్లయ్య పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు చివరి వరకు పోరాటం చేసిన యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అన్నారు. స్థానిక కార్గిల్ చౌరస్తా వద్ద లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమె ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌కుమార్, పద్మశాలీ జిల్లా అధ్యక్షుడు, విగ్రహ కమిటీ చైర్మెన్ రుద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ కొరకు మొట్టమొదటి మంత్రి పదవికి రాజీనామా చేసిన నాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీయని కొని యాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, మున్సిపల్ కమీషనర్ రాజేశ్వర్, ఎంపీపీ తోట నారాయణ, జడ్పీటీసీ లావణ్యరాజేష్, రైతు సంఘ అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, నాయకులు గడ్డం మధు, ఎంబేరి నాగభూషణం, గడ్డ మనోహర్, రాజశేఖర్, హరిప్రసాద్, జక్కుల ప్రసాద్, జగదీశ్వర్, జిందం లక్ష్మీనారాయణ, పెండెం గణేష్, సుధాకర్, ప్రసాద్, గంగాధర్, ఆనంద్, లక్ష్మీపతి, భూమేశ్వర్, జ్ఞానేశ్వర్, నరేష్, ఆనంద్, లక్ష్మయ్య, నారాయణ జగదీశ్వర్, రామకృష్ణ, సత్యం, చంద్, శంకర్, అజయ్, సురేష్, నారాయణ, రమేష్, రాజేశం, రాజేంద్రప్రసాద్, ప్రసాద్, నాగరాజు, సంజీవ్, విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులను తొలగించాలని తహశీల్దార్‌కు వినతి

కథలాపూర్, ప్రభాతవార్త



గతంలో తమపై పెట్టిన అక్రమ కేసులను తొలగించాలని కోరుతూ కథలాపూర్ మండల మున్నూరు కాపు సంఘ సభ్యులు తహశీల్దార్ మహమ్మద్ ముంతాజొద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మున్నూరు కాపుసంఘ మండలాధ్యక్షుడు చెదలు సత్యనారాయణ మాట్లాడుతూ తమపై అక్రమ కేసులు బనాయించారని, అట్టి కేసులను తొలగించాలని తహశీల్దార్‌ను కోరామన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ ఉపాధ్యక్ష, కార్యదర్శులు వెలిచాల సత్యనారాయణ, పాల్తెపు గంగాధర్, నాయకులు గాండ్ల స్వామి, జవ్వాజి ఆదిరెడ్డి, ఇప్ప ధనుంజయ్, ఆకుల గంగారెడ్డి, ఆకుల నర్సయ్య, చెదలు మహేష్, మార్గం గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పలు వినాయక మండపాల వద్ద పూజలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని వినాయక మండపాల వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, బీజేపీ కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అలాగే పట్టణంలోని 22వార్డులో శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో రుద్రాభిషేకం, అన్నదానం ప్రారంభించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, కార్యదర్శి ఎంబేరి సత్యనారాయణ, యూత్ నియోజకవర్గ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ మాడవేని నరేష్, ఆలయ కమిటీ రామ్ యువసేవ బీజేపీ కార్యదర్శి పోతుగంటి శ్రీనివాస్, బీజేవైయం జిల్లా కార్యదర్శి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వినూత్న రూపంలో భక్తులకు దర్శనమిస్తున్న వినాయకుడు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీనవతరం యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గరిక గడ్డితో ఎకో ఫ్రెండ్లీ గణనాథున్ని నెలకొల్పారు. పచ్చి గరక గడ్డితో చేసిన ఈ వినాయకుని భక్తులందరీ ఆకట్టు కుంటుంది. ఈ వినాయకుని పెట్టిన గడ్డి పచ్చగా ఉండేందుకు జాగ్రత్తలు తీసుకుంటూ నిర్వాహ కులు ఎంతగానో కృషిచేస్తున్నారు. వినాయకునిపై ఉన్న ఆపారమైన భక్తితో నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవడాన్ని పలు వురు ప్రశంసిస్తున్నారు. అలాగే ఫిల్టర్‌బెడ్ ఏరియాలో స్నేహశీలీ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు 18వేల 516గాజులతో వినాయకుని తయారు చేశారు. అట్టి గాజులను వినాయక నిమజ్జనం అనంతరం భక్తులకు పంచనున్నట్లు నిర్వాహకులు తెలుపుతున్నారు. ఈ వినూత్న వినాయకులను చూసేందుకు పట్టణ వాసులు తరలివెళ్తున్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని జిఎం కార్యాలయం ముందు ధర్నా

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయం ముందు ఎఐటియుసి నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం డిమాండ్‌ల కూడిన వినతి పత్రాన్ని ఆర్జీ 1 ఎజిఎం పర్సనల్ లక్ష్మినారాయణకు అందజేశారు. ఈ సందర్భంగా ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రామగుండం రీజియన్ కార్యదర్శి బుర్ర తిరుపతి, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్, నాయకులు శనిగల శ్రీనివాస్‌లు మాట్లాడుతూ సింగరేణిలోపని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు చాలీ చాలని వేతనాలతో ఇబ్బంది పడుతున్నారని, వారికి వేతనాలు, వివిధ రకాల సౌకర్యాలు కల్పించాలని గత ఏడాది 18 రోజుల సమ్మె నిర్వహించి, పలు సార్లు జరిగిన చర్చల వల్ల సెప్టెంబర్ 26న కేంద్ర కార్మిక శాఖ వద్ద యాజమాన్యం, యూనియన్‌లతో ఒప్పందం చేసుకోవడం జరిగిందని, దానిన ఇంత వరకు అమలు చేయనందున తిరిగి ధర్నా నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. యాజమాన్యం చేసుకున్న ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలని, లేకుంటే ఎఐటియుసి ఆధ్వర్యంలో ఈ నెల 25న ఛలో కొత్తగూడెంకు పిలుపునిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు మడ్డి ఎల్లాగౌడ్, కె.స్వామి, ఆరెల్లి పోశం, రంగు శ్రీనివాస్, ఎస్.వెంకట్ రెడ్డి, మద్దెల దినేష్, ఎం.చక్రపాని, మానాల శ్రీనివాస్, పెరుమాండ్ల రమేష్ గౌడ్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు బడికెల పోశం, ఐలక్క, వరలక్ష్మి, కొమరక్క, చంద్రారెడ్డి, ఓదెలు, కేతమ్మ, సారయ్య, నాగమణి, స్వరూప, లక్ష్మి, భూమయ్య, లక్ష్మణ్ తదితరులున్నారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను నెరవేర్చాలి

మల్యాల, ప్రభాత వార్త:

తెలంగాణ ఉద్యమ సమయంలో ముందుండి ఉద్యమాన్ని నడిపించిన నిస్వార్ధపరుడైన పద్మశాలి ముద్దుబిడ్డ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని మల్యాల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తా వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు ముల్క మల్లయ్య, కోశాధికారి బొమ్మకంటి గంగాధర్, సహాయ కార్యదర్శి భూదారపు గంగమల్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు పెంట సుధాకర్, వార్డు సభ్యులు మిట్టపల్లి దశరథం, కొండబత్తిని గంగాధర్, కటకం శ్రీనివాస్, బాలే హనుమాన్లు, రమేష్, సత్తయ్య పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## పెన్షన్ లబ్ధిదారులకు ఐడి కార్డుల పంపిణి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



ఇతర రాష్ట్రలలో ఎక్కడలేని పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. మండలంలోని అయిలాపూర్, ధర్మరాం, తిమ్మయ్యపల్లె, యూసుఫ్‌నగర్, పైడిమడుగు, జోగిన్‌పల్లి గ్రామాల్లోని పెన్షన్ లబ్ధిదారులకు ఐడి కార్డుల పంపిణి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానాన్నరు. ఇతర పార్టీల నాయకుల్లగా గాలి మాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టడం లేదన్నారు. తొమ్మిది సంవత్సరాల కాలంలో సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు ఎదో విధంగా అందేల సహాయ పడుతున్నారని అన్నారు. 65 సంవత్సరాలుగా గత ప్రభుత్వలు చేయలేని అభివృద్ధి పనులను సీఎం కేసీఆర్ చేశారన్నారు. రాబోయే ఎలక్షన్స్‌లో మచ్చుటగా మూడోసారి కెసీఆర్ కు ఓటు వేసి గెలిపియ్యాలన్నారు. మహిళ రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలుపడం హర్షించదగ్గ విషయమని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పోరాటం పలించిందని అన్నారు. ఈమేరకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్, ఎంపీపీ తోట నారాయణ, జెడ్పిటీసీ దారిశెట్టి లావణ్య, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, వైస్ ఎంపీపీ చీటి స్వరూప, ఆర్డీఓ రాజేశ్వర్, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు చీటి వెంకట్రావ్, సర్పంచులు పిడుగు రాధసందయ్య, ఇప్ప మంగరాజేంధర్. గుగ్గిళ్ళ తుక్కారాం గౌడ్, ధమ్మా భీమారెడ్డి, దుంపల నర్సు రాజనర్సయ్య, వనతడుపుల అంజయ్య, ఎంపీటీసీలు గంగాధర్, సుభాష్‌రెడ్డి, మాధురిగోపాల్, ప్రీయాంక, నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## సఫాయి మిత్ర సురక్ష సివిర్ కార్యక్రమం

కోరుట్ల, ప్రభాతవార్త



సఫాయి మిత్ర సురక్ష సివిర్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని పారిశుధ్య కార్మికులకు ఆరోగ ్య పరీక్షలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ రాజేశ్వర్ పారిశుధ్య కార్మికులకు వచ్చే పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ స్కీంలపై అవగాహన కలి ్పంచారు. అనంతరం అనారోగ్యంగా ఉన్న కార్మికులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సమీనా తబస్సుమ్, హెల్త్ సూపర్‌వైజర్ ధనుంజయ్, సానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, ఎఎన్ఎం బాలమణి, రమాదేవి, రజిత, ఆశావర్కర్ అన్నపూర్ణ, మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

వెల్గటూర్,ప్రభాతవార్త : అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. గురువారం కరీంనగర్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో వెల్గటూర్ మండలం స్తంభంపెల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చల్లూరి రామచంద్రం ఆధ్వర్యంలో మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో గురువారం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వారికి పార్టీ కండువాలు కప్పి బిఆర్ఎస్‌పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నేతృత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలతో 9 ఏళ్ల కాలంలో రాష్ట్ర అద్భుతమైన



పురోగతి సాధించిందన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం కార్మికుల నిరవదిక సమ్మె

జూలపల్లి,ప్రభాతవార్త :



జూలపల్లిలో కార్మికుల నిరవేదిక సమ్మె.ఈ మేరకు గురువారం రోజున జూలపల్లి మండల కేంద్రంలో ఎంఈవో కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల నిరవేదిక సమ్మె నిర్వహించారు. నేటి నుంచి కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేయడం జరుగుతుందని, తెలంగాణ మధ్యాహ్న భోజన రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు పూసాల రమేష్ అన్నారు. ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి ఇస్తున్న ఎటువంటి హామీ నెరవేరినందున ఈ సమ్మె చేయడం జరుగుతుంది. గత కొన్ని నెలలుగా బిల్లులు సైతం రావడంలేదని, రోజుకొక మెనో ప్రకటిస్తూ పాలు, బిస్కెట్ ఇస్తానని ప్రకటించాడు. కానీ పెండింగ్ బిల్లులు పెంచిన వేతనాలు ఇప్పటివరకు దిక్కులేదు. వారంలో మూడు కోడిగుడ్లును అందించుటకు మధ్యాహ్నం భోజన కార్మికులను గుర్తించి నిత్యవసరలు అయిన వస్తువులను మొత్తం గ్యాస్‌తో సహా పంపించి తొమ్మిది వేల రూపాయలు జీతంగా మాత్రమే ఈ పని చేయగలుగుతారు. ఇది గమనించి తెలంగాణ ప్రభుత్వం దసరా లోగా మధ్యాహ్న భోజన కార్మికులకు జీతం ప్రకటించి విద్యార్థులకు భోజన అందే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాము. లేనియెడల సమ్మె నిరవేదికంగా కొనసాగుతుందని ప్రభుత్వాన్ని కోరుచున్నామని అన్నారు.

# నరేష్‌కు బి బి గ్రేడ్ ప్రధానం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త : దూరదర్శన్ కేంద్రం ప్రసార భారతి హైదరాబాద్ వారు గత నెల ఆగస్టు 09.08.2023 శాస్త్రీయ నృత్య విభాగం అడిషన్ నిర్వహించడం జరిగింది. ఎంతో కఠినమైన ఈ అడిషన్‌లో అత్యంత ప్రతిభ కనబరిచి కూచిపూడి నాట్యం అంశంలో జగిత్యాల జిల్లాకు చెందిన ప్రముఖ కూచిపూడి నాట్యాచార్యులు తెలంగాణ బిసి సంఘ సంస్కృతిక ఆర్గనైజింగ్ సెక్రటరీ నాట్య సామ్రాట్ బొమ్మిడి నరేష్‌కుమార్‌కు, ప్రసార భారతి దూరదర్శన్ కేంద్రం అడిషన్ కమిటీ వారు బి బి గ్రేడ్ ప్రదానం చేయడం జరిగింది.

# గొల్లపల్లిలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో గురువారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చౌటపెల్లి తిరుపతి మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ నిజాం వ్యతిరేక పోరాటంతో పాటు, తెలంగాణ ఉద్యమ సమయంలో ముందుండి నడిపించారని, తెలంగాణ సాధన కోసం తన మంత్రి పదవిని సైతం వదులుకొని మలిదశ ఉద్యమానికి మార్గదర్శిగా నిలిచారని, ఆయన ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అదె లక్ష్మణ్, ఉపాధ్యాక్షులు ఎనగందుల శంకర్, గౌరవ అధ్యక్షులు అంకం భూమయ్య, గాజెంగి సత్తయ్య, యూత్ అధ్యక్ష కార్యదర్శి అంకం రవి, అంకం సతీష్, చౌటపల్లి రమేష్, అనుమల్ల వెంకటేష్, అంకం లక్ష్మినారాయణ, సామల వీరస్వామి, సాంబారి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

ఎలిగేడు,ప్రభాతవార్త : తెలంగాణ మలిదశయోధుడు కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకల్ని గురువారం ధూళికట్ట సర్పంచి గొల్లె కావేరి భూమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలపై ప్రజల్ని చైతన్యవంతంపై చేసి తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరి పోసిన యోధుడు కొండ లక్ష్మణ్ బాపూజీకి అని సర్పంచి అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

# టెంట్ కూలడంతో ఇరువురి అంగన్వాడీ టీచర్లకు గాయాలు

ధర్మపురి,ప్రభాతవార్త :



తమ సమస్యల్ని ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత కొన్ని రోజుల నుండి ధర్మపురిలోని తహశీల్దార్ కార్యాలయం సమీపాన అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ధర్నా చేస్తుండగా, గురువారం ప్రమాదవశాత్తు టెంట్ కూలిపోవడంతో ఇరువురి అంగన్వాడీ టీచర్లకు గాయాలయ్యాయి. ధర్మపురి మండలంలోని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ధర్నాలో భాగంగా కొన్ని రోజుల క్రితం తాహశీల్దార్ కార్యాలయం ముందు జాతీయ రహదారి పక్కన టెంట్ ఏర్పాటు చేసుకొని ధర్నా నిర్వహిస్తున్నారు. ప్రమాదవశాత్తు అది కూలిపోవడంతో టెంట్‌కు సపోర్టుగా అమర్చిన కర్రలు వారి మీద పడడంతో అంగన్వాడీ టీచర్లు రాజ్యలక్ష్మిలకు గాయాలయ్యాయి. మరికొందరికి స్వల్ప గాయాలయ్యాయి. గాయాలైన వారిని చికిత్స కోసం జగిత్యాల లోని ఆసుపత్రికి తరలించారు.

# ఎస్సీ వర్గీకరణ చేయకుంటే బిజెపిని నీడలా వెంటాడుతాం

కల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలో గురువారం అంబేద్కర్ సెంటర్‌లో ఎంఆర్పిఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా అంబాల రాజేందర్ మాట్లాడుతూ మాదిగ ఉపకులాల కోసం సుదీర్ఘంగా పోరాటం చేస్తున్న మంద కృష్ణ మాదిగ అలుపెరుగా పోరాటం చేస్తున్నాడని, ప్రత్యేక పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టకపోతే మాదిగల వాడలకు వస్తే నీడలాగా మాదిగ సమాజం వెంటాడుతారని హెచ్చరించారు. ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు అంబాల రాజేందర్, ఎంఆర్పిఎస్ మండల ఇంచార్జ్ దాసరి కిషన్, పాల రాజేశం, మరుపాక మొండయ్య, మానస, రజిత, లత, రాజేష్, ఆరాధ్య, స్వర్ణ, మల్లిక, సుజాత, లిఖిత, పాల శంకర్, రాజు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# స్వలాభం కోసమే పార్టీ మార్పు

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొంతమంది భారతీయ జనతా పార్టీని వీడి కేవలం స్వలాభం కోసమే ఇతర పార్టీలోకి మారుతున్నారని బిజెపి మండల అధ్యక్షులు రేకుపల్లి రవీంధర్‌రెడ్డి విమర్శించారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ నిన్న పార్టీ వీడిన వారు గతంలో టిఆర్ఎస్ నుండి వచ్చి ఇప్పుడు టిఆర్ఎస్‌లోకి చేరారు అంతకుమించి ఏమి లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బుచ్చిరాములు, బిజెవైయం జిల్లా ఉపాధ్యాక్షులు గోల్కొండ రాజు, మండల ఉపాధ్యాక్షులు శ్రీనివాసరెడ్డి, బిజెవైఎం మండల అధ్యక్షులు నాగరాజు, బిజెపి నాయకులు అరుణ్‌కుమార్, తదితరులున్నారు.

# అంగన్వాడీలపై అక్రమ కేసులను ఎత్తివేయాలి

-బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తిరుపతి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



తమ డిమాండ్ల సాధన కోసం కలెక్టరేట్ ముట్టడి చేపడితే విధులకు ఆటంకం కలిగించారంటూ పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పడాల తిరుపతి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో అంగన్వాడీ ఉద్యోగులు తమ డిమాండ్ల సాధనకోసం గత కొన్ని రోజులుగా సమ్మెలో కొనసాగుతున్నారన్నారు. అయినను ప్రభుత్వం స్పందించక పోవడం తోనే కలెక్టరేట్ ముట్టడి చేశారన్నారు. ఈ ప్రకారంగా నైనా ప్రభుత్వం తమ సమస్యను పరిష్కరిస్తుందని అంగన్వాడీలు భావిస్తే దీనికి విరుద్ధంగా విధులకు ఆటంకం కలిగించారంటూ 13 మంది అంగన్వాడీ ఉద్యోగులపై అక్రమ కేసులు బనాయించడం ప్రభుత్వ నిర్బంధ చర్యలకు నిదర్శనంగా భావిస్తున్నా మన్నారు. సత్వరమే అంగన్వాడీ ఉద్యోగులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి అంగన్వాడీ ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని పడాల తిరుపతి డిమాండ్ చేశారు. ఆయన వెంట బిజెపి కార్యకర్తలు, అంగన్వాడీలు ఉన్నారు.

# భార్య కోసం విద్యుత్తు టవర్ ఎక్కి భర్త హల్‌చల్

వెల్గటూర్,ప్రభాతవార్త :



వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎండపల్లి మండలం పడకల్ గ్రామానికి చెందిన మేకల ప్రభాకర్ గత కొన్ని రోజులుగా భార్య కాపురానికి రావడం లేదని గురువారం గ్రామ సమీపంలో విద్యుత్తు టవర్ ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని హల్‌చల్ చేయడంతో ఈ విషయం స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ధర్మపురి సిఐ రమణమూర్తి ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని టవర్ ఎక్కిన ప్రభాకర్‌తో మాట్లాడి భార్య లావణ్యను రప్పించి సమస్య పరిష్కరిస్తామని చెప్పారు. ప్రభాకర్ టవర్ దిగి రావడంతో ప్రభాకర్, లావణ్య భార్యభర్తలకు పోలీస్ స్టేషన్‌లో సిఐ రమణమూర్తి కౌన్సిలింగ్ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది.

# మధ్యాహ్న భోజన పథకం నిలిపివేయడంపై ఎమ్మెల్యే పట్టించుకోవాలి

**-మాజీ సింగిల్ విండో చైర్మెన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి**



మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం నిలిపివేయడంపై ఎమ్మెల్యే పట్టించుకోవాలని మాజీ సింగిల్ విండో చైర్మెన్, బ్లాక్ కాం గ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత రెండు రోజుల నుండి ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం నిలిపివేయడంపై విద్యార్థులు పస్తులుండాల్సి వచ్చిందని ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నాటి నుండి విద్యార్థులకు సిఎం మనుమడు తినే భోజనం పెడుతామని గొప్పలు చెప్పుకుంటూ నేడు ఇలా విద్యార్థులను పస్తులు ఉంచడం సరికాదని తెలిపారు. విద్యార్థులకు భోజనం వండే ఆయాలకు నెలకు రూ.3వేలు ఇస్తామని గత సం. అసెంబ్లీ సాక్షిగా మాట ఇచ్చిన సిఎం కెసిఆర్ నేటికి ఆ మాటను నెలబెట్టుకోలేదని ఇప్పటికి ఆయాలకు నెలకు రూ.1000 ఇవ్వడం సబబు కాదని దీని వల్ల ఆయాలు , హెల్పర్లు విధులకు రాకపోవ డంతో విద్యార్థులు పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడిం దన్నారు. తక్షణమే ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు చొరవ తీసుకుని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు భోజనం అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఓటు లేదనే వారిని ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ప్రభుత్వం స్పందించకుంటే కాంగ్రెస్ పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని హెచ్చరిం చారు. అలాగే అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు దీక్ష చేపట్టిన తరుణంలో వారి సమస్యలను ప్రభుత్వం పరిష్కారించాలని డిమాండ్ చేశారు.

# మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదంపై మాజీ ఎమ్మెల్యే హర్షం



మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త : చట్ట సభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన మహిళ రిజర్వేషన్ బిల్లు లోక్‌సభ ఆమోదించడం పట్ల మాజీ ఏఐసిసి మెంబర్, మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి జ్యోతక్క హర్షం వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్ నుండి ఫోన్ ద్వారా మెట్‌పల్లి విలేకరులతో మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి సమర్థిస్తుందని, అనాడు మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ ఈ బిల్లు తీసుకరావడానికి ఎంతో ప్రయత్నం చేశారాని దురదృష్టవశాత్తు అది రాజ్యసభలో వీగిపోయిందని గుర్తు చేశారు. మహిళలకు రిజర్వేషన్ కల్పించడం ఇప ్పటికి చాలా అలస్య మైందని, అలాగే ఓబి సిలకు కోట లేకపోవడం పట్ల ఒకింత అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇకనైనా సాధ్యమైనంత తొందరగా బిల్లు అమలులోకి తెచ్చేలా కృషి చేయాలని కోరారు.

# వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌ను వెంటనే ప్రారంభించాలి

**-కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు మహ్మద్ ఖుతుబొద్దిన్ పాషా**



మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త : పట్టణంలోని వెల్లుల్లరోడ్‌లో నిర్మాణం చేపడుతున్న నాన్‌వెజ్, వెజ్ మార్కెట్‌ను వెంటనే ప్రారంభించాలని కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు మహ్మద్ ఖుతుబొద్దిన్ పాషా డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సుమారు రెండు సం.ల క్రితం వెల్లుల్లరోడ్‌లో రూ.6.50కోట్లతో ప్రజాప్రతినిదులు,మార్కెట్ నిర్మాణ పనులు ప్రారంభించారాని నిధులు సంపూర్ణంగా విడుదల కాకపోవడంతో నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉనా ్నయన్నారు. మొన్నటి వరకు ఎన్నో ఏళ్ళుగా పట్టణంలోని చావిడి రోడ్‌లో కూరగాయల విక్రయించుకునా ్నరాని ప్రస్తుతం వెల్లుల్లరోడ్‌లో రోడ్డుపైనే విక్రయాలు జరపడంతో కూరగాయల విక్రేతలతో పాటు ప్రజలకు, వాహనదారులకు ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారాని తెలిపారు. ప్రజా సమస్యలపై పాలకులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఇప్పటికైనా పాలకులు, మున్సిపల్ అధికారులు స్పందించి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కోరె రాజు, చరణ్, సింగ్ విష్ణువర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూర్ గ్రామ చెక్‌డ్యాంను పరిశీలించిన జువ్వాడి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్ గ్రామ చెక్‌డ్యాంను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, ధర్మపురి ఆలయ మాజీ చైర్మెన్ జువ్వాడి కృష్ణరావు బుధవారం రాత్రి రైతులతో కలిసి పర్యవేక్షించారు. కాగా ఆత్మకూర్ గ్రామ చివరలో చెక్‌డ్యాం పక్కన కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఇంజనీర్ డిజైనర్ లోపంతో దాదాపు రెండు వేల ఎకరాల వరకు భూములు గల..వ్యవసాయ పనులకు వెళ్ళే దారి తెగిపోవడంతో రైతులు చుట్టూ తిరిగి 15 కిమీ మేర తిరిగి వారి భూములకు వెళ్ళి వ్యవసాయ పనులు చేసుకోవడం జరుగుతుందని... ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు తాను చాలా అభివృద్ధి పనులు చేపట్టినా అంటూంటారు మరి ఈ సమస్య ఎమ్మెల్యేకు కనబడటం లేదా అని దీనిపై వెంటనే అధికారులతో మాట్లాడి తెగిపోయిన రోడ్డు మరమ్మత్తులు చేసి వెంటనే రైతులకు ఇబ్బందులు తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాస్, రైతులు ఏలేటి లింగారెడ్డి దిలిప్‌గౌడ్, రాకేష్ కుంట భూమేష్, భూమరెడ్డి, ప్రదీప్‌రెడ్డి, నగేష్‌రెడ్డి, కుంట బాలరాజ్, తిరుపతిరెడ్డి, లక్ష్మణ్, గ్రామస్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘనంగా నివాళులు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త : కొండా లక్ష్మణ్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు గురువారం పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. అలాగే పట్టణంలోని మార్కండేయ కమ్యూనిటి హాల్‌లో ఏర్పాటు చేసిన చిత్రపటానికి బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే తనయుడు డా.కల్వకుంట్ల సంజయ్, పద్మశాలి సంఘ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో కౌన్సిలర్లు, బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, పద్మశాలి సంఘ నాయకులు,మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.





# మెట్‌పల్లి వార్త

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు సన్మానం

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా స్థాయిలో ఇబ్రహీంపట్నం మేజర్ గ్రామ పంచాయితీకి స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గ్రామ సర్పంచ్ నేమూరి లత సత్యనారాయణ, ఉపసర్పంచ్ గూడ రాంరెడ్డిలను లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు నోముల రంజిత్‌రెడ్డి గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రెబ్బటి రాజశేఖర్‌యాదవ్, పొనకంటి వెంకట్, దేవయ్య, నాంపల్లి రమేష్, పవన్, కుర్మ గంగారెడ్డి, మర బుచ్చన్న, శాంతి భూషణ్, గడ్డం శేఖర్, రాజేందర్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఇల్లును సీజ్ చేసిన అధికారులు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లి పట్టణంలోని దుబ్బ వాడకు చెందిన ఓ వ్యక్తి నిబంధనలకు విరుద్ధంగా ఇంటిని నిర్మించడంతో వార్డు ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేయగా మున్సిపల్ అధికారులు పనులు నిలిపివేయాలని నోటీసులు జారీ చేసినా నోటీసులు దిక్కరించి నిర్మాణం చేపడుతుండడంతో ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు గురువారం ఆ ఇంటిని సీజ్ చేశారు. కాగా ఇంటి నిర్మాణాన్ని నిలిపివేయాలని మున్సిపల్ అధికారులు గత నాలు గు నెలల క్రితం నోటీసులు అందజేసినప్పటికి స్పందించకపోవడంతో అధికారులు రంగంలోకి దిగి ఇంటిని సీజ్ చేసినట్లు తెలిపారు. ఇంటి నిర్మాణం చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ నిబంధనలు అనుసరించి ఇంటి నిర్మాణాలు చేపట్టాలని సూచించారు.

# ఘనంగా బలరామ జయంతి వేడుకలు

మల్లాపూర్ - ప్రభాతవార్త : బలరామ జయంతిని పురస్కరించుకుని భారతీయ కిసాన్ సంఘ్ మల్లాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కల్లెం మహిపాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కావారం భూమరెడ్డి, కిసాన్ సంఘ జిల్లా చెరుకు విభాగం ప్రముఖ్ న్యావనంది లింబారెడ్డి, రైతులు తోట నారాయణ, తోట భూమేశ్వర్, చంద్రశేఖర్, గంగారాజం, మహేష్, తిప్పిరెడ్డి అంజిరెడ్డి, జలపతి, నారాయణ, రమేష్, భూమన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ బాలికలకు స్పాట్ అడ్మిషన్లు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 2023-24 విద్యా సంవత్సరానికి,ఎస్సీ బాల బాలికలకు 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్నసీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్స్ నిర్వహించబడును.2023లో సంబంధిత పరీక్ష రాసి సీటు రాని వారికి,జాయిన్ కాలేని వారికి,ఎస్సీ వికలాంగులకు,ఆర్ఫన్స్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వబడును.సంబంధిత పత్రాలతో 23.09.2023 తేదిన చింతకుంట గురుకుల పాఠశాలలో ఉదయం 10.00 గంటలకు హాజరు కావాలని జిల్లా సమన్వయ అధికారి పి.వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

రాజన్న సిరిసిల్ల వార్త



# ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజి వర్ధంతి వేడుకలు



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః
కొండ లక్ష్మణ్ ఆశయాలకు అనుగుణంగా సంబ్బంద వర్గాల సంక్షేమం ప్రభుత్వం కృషి చేస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ అన్నారు. కొండ లక్ష్మణ్ బాపూజి వర్ధంతి సందర్భంగా గురువారం బాపూజి జంక్షన్‌లో విగ్రహానికి పూల మాలను మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ తోలి మలి ఉద్యమంలో మరుకైన పాత్ర పోషించారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా అమూల్యమైన సేవలు అందిస్తున్న సమయంలో తెలంగాణ రాష్ట్రం కోసం మంత్రి పదవిని రాజీనామా చేసిన మొట్ట మొదటి మంత్రి లక్ష్మణ్ బపూజి అన్నారు. అఖిల భారత పద్మశాలి సంఘం ఏర్పటులో కీలక పాత్ర పోషించి పద్మశాలిల సమస్యలపై పోరాడుతూ పద్మశాలి కుల బాంధవుల ఐక్యతకై విశేష కృషి చేసి నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిడిసి చైర్మన్ గూడురి ప్రవిణ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్టల్స్‌లో నాణ్యమైన భోజనం అందించాలి

**ఏబివిపి రాష్ట్ర హాస్టల్స్ కన్వినర్**

**మారవేణి రంజిత్**



సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త ః
జిల్లాలోని ప్రభుత్వ హాస్టల్స్ లు, గురుకులల్లో నాణ్యమైన ఆహారం అందించాలని ఏబివిపి రాష్ట్ర హాస్టల్స్ కన్వినర్ మారవేణి రంజిత్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్టల్స్ లలో నాణ్యమైన భోజనం అందించడం లేదని అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ గురుకులాల్లో మౌళిక వసతులతో పాటు నాణ్యమైన ఆహారం అందించాలని అన్నారు. బిసి హాస్టల్‌ను గంభీరావుపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని అన్నారు. బిసి హాస్టల్ లేక పోవడంతో విద్యార్థులు అడ్మిషన్స్ చేసుకోని హాస్టల్ వసతి లేకపోవడంతో అడ్మిషన్ రద్దు చేసుకోవడం జరిగిందని అన్నారు.ఎస్సి వసతి గృహం మాత్రమే ఉందని అన్నారు. జూనియర్ డిగ్రి కళాశాల విద్యార్థులకు గర్ల్స్ హాస్టల్ ఏర్పాటు చేయాలని అన్నారు. హాస్టల్స్ లలో పురుగులు,మెరిగేలు రావడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అక్కేం నాగరాజు, ప్రకాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతి వేడుకలు



ఓదెల, ప్రభాత వార్త:
ఓదెల మండల కేంద్రంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించి స్వీట్లు పంపిణీ చేశారు. పలువురు వక్తలు మాట్లాడుతూ.... స్వాతంత్ర్య పోరాటంలో, తెలంగాణ పోరాట యోధుడు బడుగు, బలహీన వర్గాల ఆశ జ్యోతి కొండా లక్ష్మణ్ బాపూజీ అని, ఆయనను స్ఫూర్తిగా తీసుకుని పద్మశాలీలు రాజకీయ చైతన్యంతో ప్రజాక్షేత్రంలో ముందుండాలని అన్నారు. అందుకు పద్మశాలీలు ఐకమత్యంతో ఏకాభిప్రాయం తో సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి గ్రామ అధ్యక్షుడు ఈప్పనపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు గుండేటి కుమార్, ప్రధాన కార్యదర్శి మెరుగు సారంగం, కోశాధికారి కొంపల్లి సతీష్, సంయుక్త కార్యదర్శి క్యాతం రమేష్, కార్యవర్గ సభ్యులు రమేష్, క్యాథం ప్రసాద్, సింగం నరసింగం, కొక్కుల రవి, దాసరి లక్ష్మణ్, రాకేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల స్థాయిలో విద్యార్థులకు ఎస్.జీ.ఎఫ్ క్రీడలు చక్కటి వేదిక

**ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి**



చిగురుమామిడి, ప్రభాతవార్త
విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయుటకు గాను విద్యాశాఖ ఆధ్వర్యంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) పేరుతో మండలస్థాయి క్రీడోత్సవాలు చిగురు మామిడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో గురువారం రోజున ఏర్పాటుచేశారు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి క్రీడా పతాకావిష్కరణ చేశారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ విద్యార్థి దశలో చదువుతో బాటు క్రీడల్లో ఆసక్తి కలిగిన విద్యార్థులకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలు ఎంతో దోహద పడతాయ న్నారు. మండల స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు కూడా ఎంపిక కావచ్చని, ఎంపిక కాబడిన విద్యార్థులకు లభించే క్రీడా సర్టిఫికేట్ ఉన్నత చదువుల్లో, ఉద్యోగ అవకాశాల్లో ఉపయోగపడుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎస్‌జీఎఫ్ క్రీడలు ఒక వరం లాంటివని, రెండు రోజుల పాటు జరిగే ఈ క్రీడా కార్యక్రమంలో విద్యార్థులకు అన్ని వసతులు కల్పించి మండలస్థాయి క్రీడలను విజయవంతం చేయాలని ఎంపిపి కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఇప్ప నరేందర్, ఎంపిడిఓ ఎం నర్సయ్య, ఎస్సై సామల రాజేష్, విద్యాధికారి కే శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, సర్పంచ్ బెజ్జంకి లక్ష్మన్, రైసన మండల కోఆర్డినేటర్ పెనుకుల తిరుపతి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొండ లక్ష్మణ్ బాపూజి వర్ధంతి వేడుకలు



సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త ః
కొండ లక్ష్మణ్ బాపూజి ఆశయ సాధనకు కృషి చేయాలని బిజేపి పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ అన్నారు. లక్ష్మణ్ బాపూజి 12వ వర్ధంతి సందర్భంగా కొండ లక్ష్మణ్ బాపూజి విగ్రహం వద్ద పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ తెలంగాణ సాధన కొసం మంత్రి పదవిని రాజీనామ చేసిన మహనియుడు అని అన్నారు. తొలి,మలి తెలంగాణ ఉద్యమంలో ఎంతో మందిని చైతన్య పరిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ఆగిశెట్టి శ్రీనివాస్, పార్లమెంటు కన్వీనర్ ఆడేపు రవీందర్, గౌడ వాసు, దాసరి శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎనుగంటి నరేష్, శ్రీహరి, గుండెల్లి వేణు, మైసయ్య, గుడ్ల విష్ణు, ఆనంద్ బాబు, మల్లేశం, రామకృష్ణ, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగం డబ్బు ముఖ్యం కాదు

**- మానవ సేవే గొప్పది - ఎంపిపి**

వీణవంక, ప్రభాత వార్త:
ఉద్యోగం, డబ్బు ముఖ్యం కాదు... మానవ సేవే గొప్పదని ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి అన్నారు. గురువారం వీణవంక మండల కేంద్రంలో మండల పరిషత్ లో పర్యవేక్షకునిగా పనిచేస్తున్న గాజుల భాస్కర్ స్వచ్ఛంధ పదవి విరమణ సన్మాన కార్యక్రమం ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ.... సమాజంలో కొంత మంది మాత్రమే సమాజ సేవకు అంకితం అవుతారని అందులో భాగంగానే పర్యవేక్షకుడు భాస్కర్ విధి నిర్వహణలో సమయపాలన పాటించడంతో ప్రజాప్రతినిధులు, సహ ఉద్యోగులు అందుబాటులో ఉండి గ్రామాల అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు 12 సంవత్సరాలు ముందుగా పదవి విరమణ చేయడం విచారం వ్యక్తం చేయడంతో పాటు ఈలాంటి స్ఫూర్తిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీనివాస్, విద్యాధికారి శ్రీనివాస్, జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు నాగిడి సంజీవ రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు కాసం వీరారెడ్డితో పాటు ఎంపిటిసిలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.



# మంథని పట్టణ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషిచేస్తాం

- మంత్రి కొప్పుల ఈశ్వర్





**మంథని - ప్రభాతవార్త:** మంథని మున్సిపాలిటీని అన్నివిధాలుగా అభివృద్ధి చేయటానికి తాము అన్నివిధాలుగా కృషిచేస్తానని రాష్ట్ర సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. గురువారం మంథని పట్టణ పరిధిలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం అంబేడ్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. మంథని ప్రాంతంలో జరుగుతున్న అభివృద్దిని ఆయన కొనియాడారు. మంథని ప్రజల గురించి ఆలోచిస్తూ అందుబాటులో ఉన్న నాయకున్ని ఎన్నుకోవాలని రానున్న ఎన్నికల్లో పుట్ట మధుకు సంపూర్ణ సహాకారం అందించాలని ఆయన కోరారు. జడ్పీ చైర్మన్ పుట్ట మధు మాట్లాడుతూ మంథని పట్టణ అభివృద్ధి కోసం తమ కుటుంబ అన్నివిధాలుగా కృషిచేస్తుందన్నారు. పట్టణం అభివృద్ధి కోసం కూచ్‌రాజ్‌పల్లి వద్ద రూ.6కోట్లతో బొక్కలవాగు పైన రోడ్డుడ్యాం నిర్మాణం చేస్తున్నామని దీనిద్వార పట్టణం నలుమూలల అభివృద్ధి చెందుతుందన్నారు. తనను ఎమ్మెల్యేగా చేసిన తరువాత బొక్కలవాగులో పడవలు తిప్పుతామని అదేవిధ:గా పట్టణంలోని రావులచెరువు, తమ్మిచెరువును, అంబేడ్కర్ చెరువును అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తాన్నారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులపైన ప్రజల్లో చర్చ జరుగాలన్నారు. కాంగ్రెస్‌పార్టీ చేతిలో గ్రామపంచాయతీ ఉన్న సమయంలో గ్రామ ప్రజలు ఎన్నోరకాలుగా ఇబ్బందులకు గురైనారన్నారు. పట్టణ ప్రజల సంక్షేమం కోసం తాము నిరంతరం తాపత్రయం పడుతున్నామన్నారు. ప్రజలు ఎవరిద్వార అభివృద్ధి జరుగుతుందో తెలుసనుకోవాలన్నారు. ఈనెల 24నుండి నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భూపాలల్లి జడ్పీచైర్మన్ జక్కు శ్రీహర్షిణి, మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్‌చైర్మన్ ఆరెపల్లి కుమార్, ఎంపిపి కొండ శంకర్, తగరం సుమలత శంకర్‌లాల్‌తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ఆధార్ మానిటరింగ్ కమిటీ మూడవ సమావేశం



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ సమావేశ గది యందు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆదేశాల క్రమం మూడవ జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. డిస్టిక్ లెవెల్ ఆధార్ మానిటరింగ్ కమిటీ యొక్క ముఖ్య ఉద్దేశం డియంఎస్ డ్యాకుమెంట్ అప్డేషన్స్ జిల్లాలో ఉన్న ప్రతి ఒక పౌరులు తమ తమ డిటెయిల్స్‌ను ఆధార్ సెంటర్ యందు అప్డేట్ చేసుకోవాల్సిందిగా సూచించినారు. ఆధార్ నమోదు, అప్డేషన్స్ చేసుకునే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత అన్నారు. 10 సంవత్సరాల క్రితం నుండి ఆధార్ అప్డేట్ చేసుకోని వారు అప్డేట్ తప్పనిసరిగా చేసుకోవాలని అలాగే 5,10 సంవత్సరాలు దాటిన పిల్లలందరికీ తప్పనిసరిగా అప్డేట్ చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ 10 సంవత్సరానికి ఒకసారి తప్పకుండా ఎమ్‌బియు (మండేటరీ బయోమెట్రిక్ అప్డేట్) చేయించుకోవాల్సిన అవసరముందని సూచించారు. లేదంటే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పథకాల అమలులో ఇబ్బందులు ఎదురుకోవాల్సి వస్తుందని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో అదనపు ఎస్పీ ప్రభాకర్, ఆర్డీవో కోరుట్ల రాజేశ్వర్, ఆర్డీవో మెట్‌పల్లి మధు, ఎల్‌డియం వెంకట్‌రెడ్డి, పోస్టల్ సూపరింటెండెంట్ రవీంధర్, డియంహచ్‌ఓ శ్రీధర్, డిఆర్డీవో నరేష్, డిఇవో జగన్‌మోహన్‌రెడ్డి, డిసిఎస్‌వో వెంకటేష్, యుఐడిఎఐ అసిస్టెంట్ మేనేజర్ సత్యకల, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ హనుమంత రావు, ఈడియం మమత, టిఎస్‌టిఎస్ డిస్ట్రిక్ట్ మేనేజర్ చేతన్, టిఎస్ ఆన్‌లైన్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సురేష్, అధికారులు పాల్గొన్నారు.

# కోటి 25లక్షలతో జిల్లా కేంద్ర గ్రంథాలయం నిర్మాణం

- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్

- నూతన గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రి



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా కేంద్రంల కోటి 25లక్షల వ్యయంతో నూతన గ్రంథాలయ భవనం నిర్మిస్తున్నామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. గురువారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించే గ్రంథాలయానికి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో కోటి 25లక్షల రూపాయల వ్యయంతో నూతన గ్రంథాలయ భవన నిర్మాణం చేపట్టామని, మొదటి దశలో ప్రభుత్వం 50లక్షలు మంజూరు చేసిందని, విడతలవారీగా భవన నిర్మాణ పనులు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన గ్రంథాలయాలను బాగు చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం సిఎం కెసిఆర్ నాయకత్వంలో కట్టుదిట్టమైన చర్యలను తీసుకుంటుందని తెలిపారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ గ్రంథాలయాలను డిజిటలైజ్ చేస్తున్నామని, గ్రంథాలయాల్లో ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని మంత్రి అన్నారు. పోటీ పరీక్షలకు ఉపయోగ పడే విధంగా గ్రంథాలయాల్లో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో పెట్టామని, వివిధ వర్గాల ప్రజలు గ్రంథాలయాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ గిరిష్ బాబు, డిఈ శంకరయ్య, ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.

## క్రీడలు స్ఫూర్తితో ఆడాలి.. బీసీ వెల్ఫేర్ డైరెక్టర్ రాం రెడ్డి



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కమలాపూర్ మండలం ఎంజెపి బాయ్స్ పాఠశాల యందు ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి క్రీడలను బిసి వెల్ఫేర్ డైరెక్టర్ రాంరెడ్డి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ సంజీవ్, డిసివో సరిత, ఎంజెపి బాయ్స్, గర్ల్స్ ప్రిన్సిపాల్‌లు మల్లయ్య, ప్రఫుల్ల దేవిలు ఏర్పాటు చేయగా, బిసి వెల్ఫేర్ డైరెక్టర్ రాంరెడ్డి, సిఐ సంజీవ్ జాతీయ పతాకాన్ని మరియు క్రీడాల జెండను ఎగురవేసి దీపాలంకరణ చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బిసి వెల్ఫేర్ డైరెక్టర్ రాంరెడ్డి, సిఐ సంజీవ్‌లు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలను స్ఫూర్తితో ఆడాలని అన్నారు. పిఈటీలు ఆటలను షెడ్యూలు ప్రకారం పార్షియాలిటీ లేకుండా ఉండేవిధంగా ఆటలను ఆడించాలని కోరారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యం సాధించాలని సూచించారు. క్రీడల్లో అలవర్చుకునే స్నేహభావం ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, శ్రద్ధ పెరుగుతాయన్నారు. విద్యార్థులు రాష్ట్ర జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఎంజెపి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పిఈటిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుంది

- బిఆర్ఎస్ పాలనలో అంతా అరాచకమే న- దరఖాస్తులు స్వీకరించకుండా దళిత బంధు
- లబ్దిదారుల ఎంపిక ఎలా చేస్తున్నారు...?
- దళిత బంధు ఎమ్మెల్యే బంధుగా మారిందని అని ఆగ్రహం
- జీవో-8లో పేర్కొన్నట్లుగా ప్రజాప్రతినిధులు - అంటే ఎవరో కలెక్టర్ స్పష్టతనివ్వాలి
- కాంగ్రెస్ గ్యారంటీ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్తాం - పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తుందని జగిత్యాల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో గురువారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నాలుగున్నర ఏళ్లుగా బిఆర్ఎస్ నాయకులు కుంభకర్ణుడిగా నిద్రపోయి ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఏదో చేస్తున్నామని ప్రజలకు భ్రమ కల్పించేందుకు బిసిబంధు, మైనార్టీ బంధు, దళితబంధు అంటూ ఆర్భాటాలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బిసి బంధు, మైనార్టీ బంధు, దళితబంధు అంటూ ప్రజలను మభ్య పెడుతున్నారని ధ్వజమెత్తారు. 2018 నుండి గృహ నిర్మాణ కార్యక్రమాలు దళితులు, బలహీనవర్గాల స్వయం ఉపాధి పథకాలు పూర్తిగా స్తంభింపజేశారు. శాసనమండలిలో అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా స్వయం ఉపాధి పథకాల అమలు నిలిచిపోయింది అని స్వయంగా మంత్రి గంగుల కమలాకర్ చెప్పడం రాష్ట్రంలో స్వయం పథకాల అమలుపై ప్రభుత్వం చిత్తశుద్దికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. 2018 నుండి డబుల్ బెడ్ రూం పథకం ద్వారా పూర్తిగా నిలిపి వేశారు. పదేళ్లలో గృహ నిర్మాణ వ్యయం రెట్టింపు కాగా ఇంటి నిర్మాణం కోసం రూ.10 లక్షలు ఇవ్వాల్సిందిపోయి రూ.3 లక్షలు ఇస్తామంటున్నారని డబుల్ బెడ్‌రూం లబ్దిదారుల ఎంపికలో ప్రజా ప్రతినిధుల జోక్యం లేకుండా కంప్యూటర్ డ్రా పద్దతి చేపట్టామని మంత్రి కెటిఆర్ చెప్పారని, అది కేవలం హైదరాబాద్‌కు పరిమితమా అని నిలదీశారు. బడ్జెట్ 2022-23లో ఇళ్ల నిర్మాణం కోసం రూ.12 వేల కోట్లు కేటాయించారని, 2022-23 దళితబంధు కోసం రూ.17,700 కోట్లు కేటాయించినా ఎమయ్యాయని, కేటాయించిన నిధులు వెచ్చించకపోవడం దళిత సమాజాన్ని వివక్షకు గురిచేసి నట్టేనని అన్నారు. దళితబంధును ఎమ్మెల్యేబంధుగా మారిందని, రాష్ట్రంలో కొనసాగుతుంది భారత రాజ్యాంగమా బిఆర్ఎస్ ప్రత్యేకంగా ఏదైనా రాజ్యాంగం అమలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఏ సంక్షేమ కార్యక్రమం అయిన ధరఖాస్తులు స్వీకరించడం సహజమని అన్నారు. ఆశావాహుల నుండి దరఖాస్తులు స్వీకరించకుండా దళితబంధు లబ్దిదారులను ఏవిధంగా ఎంపిక చేస్తున్నారని, దళితబంధు లబ్ది దారులు ఎంపికలో ప్రజాప్రతినిధుల సలహా మేరకు అని జీవోలో పేర్కొన్నారు. ఈ ప్రజాప్రతినిధులు ఎవరు ఎమ్మెల్యేలా, ఎంపిలా, ఎంపిపి, జెడ్పిటిసిలా, ఎంపిటిసిలా సర్పంచుల ఎవరిని సంప్రదించి లబ్దిదారులను ఎంపి చేస్తారని అన్నారు. కలెక్టర్లు రాజకీయాలకు అతీతంగా రాగద్వేషాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని రాజ్యాంగంపై ప్రమాణం చేసినట్లుగా బాధ్యతలు పారదర్శకంగా నిర్వహిస్తున్నారా ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు. దళితబంధు లబ్దిదారులకు ఎలా ఎంపిక చేస్తున్నారో తెలియక దళిత సమాజం ఆందోళన చెందుతోందని అన్నారు. కాంగ్రెస్ గ్యారంటీ పథకాలు ప్రతి ఇంటికి తీసుకెళ్తామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. సిలిండర్ ధర ఎంత ఉన్నప్పటికీ రూ.500లకే అందజేస్తామని, ప్రతి మహిళకు రూ.2.500, ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తామని, వరి ధాన్యం మద్దతు ధరపై అదనంగా రూ.500 చెల్లిస్తామని, గృహజ్యోతి కింద 200 యూనిట్లు వరకు ఉచితంగా అందజేస్తామని అన్నారు. కాంగ్రెస్ గ్యారంటీ కార్డు, ప్రజల హక్కు పత్రం. ఇంటి ఇంటికి కాంగ్రెస్ గ్యారంటీ తీసుకెళ్తామని అన్నారు. బిఆర్ఎస్ అనాలోచిత విధానంతో మిషన్ భగీరథ పేరిట 50 వేల కోట్ల ఆర్థిక భారం ప్రజలపై మోపారని విమర్శించారు. ఎన్‌టిపిసిలో 4000 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉన్నా ఎందుకు యాదాద్రి నిర్మిస్తున్నారు. కార్యక్రమంలో పిసిసి ప్రచార కమిటీ సభ్యులు గిరి నాగభూషణం, బండ శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందయ్య, కాంగ్రెస్ జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు జున్ను రాజేంధర్, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేంధర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ధర రమేష్‌బాబు, కాంగ్రెస్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సిరాజొద్దిన్ మన్సూర్, చందా రాధా కిషన్, మహేంధర్‌గౌడ్, నరేష్‌రెడ్డి, వేణు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండా మధు పాల్గొన్నారు.

వార్త కథనానికి స్పందన

## ఎన్ఫోర్స్‌మెంట్ టీంకు లేఖ రాసిన మెట్‌పల్లి మున్సిపల్ అధికారులు

**మెట్‌పల్లి - ప్రభాతవార్త:** ఈనెల 18న మెట్‌పల్లిలో జోరుగా అక్రమ నిర్మాణాలు అన్న కథనంతో వార్త దినపత్రికలో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. మున్సిపల్ పరిధిలో అనుమతులు లేకుండా చేపట్టిన అనాధికార నిర్మాణాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్ మెట్‌పల్లి ఎన్ఫోర్స్‌మెంట్ టీం సభ్యులకు లేఖ రాసినట్టు తెలిపారు. తెలంగాణ మున్సిపాలిటి చట్టం 2019 సెక్షన్ 178(8) ప్రకారం అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం, సెక్షన్ 180 ప్రకారం అక్రమ నిర్మాణ యాజమానులకు జరిమానా విధించడం లేదా సీజ్ చేయడం, ఇతర చర్యలు తీసుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇట్టి అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని ప్రజలు నిబంధనలను అనుసరించి నిర్మాణాలు చేపట్టుకోవాలని సూచించారు.

# పాడి రైతుల సంక్షేమమే కరీంనగర్ డెయిరీ ధ్యేయం

**- చైర్మన్ చలిమెడ రాజేశ్వర్ రావు**

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పాడి రైతుల సంక్షేమం కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు కరీంనగర్ డెయిరీ చైర్మన్ చలిమెడ రాజేశ్వర్ రావు అన్నారు. గురువారం పాడిరైతు బరోసా పథకంలో అర్హులైన(101) మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.50వేల చొప్పున 50 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. కరీంనగర్ యూనిట్ పరిధిలో 19 మంది, అగ్రహారం యూనిట్ పరిధిలో 29 మంది, జగిత్యాల యూనిట్ పరిధిలో నాలుగురు, హుస్నాబాద్ యూనిట్ పరిధిలో 18 మంది, కోహెడ యూనిట్ పరిధిలో 13 మంది, జమ్మికుంట యూనిట్ పరిధిలో 15 మంది, కామారెడ్డి యూనిట్ పరిధిలో ముగ్గురు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. పాడిరైతు సంక్షేమ నిధులు రూ.90వేల్లను హుస్నాబాద్ యూనిట్ పరిధిలో రైతులకు అందజేశారు. పశుగ్రాసం పెంచిన 110 మంది లబ్ధిదారులకు రూ.55వేల చెక్కులు అందజేశారు. పాడిరైతుల పిల్లలకు అత్యుత్తమ మార్కులు సాధించిన 1170 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.800 చొప్పున రూ.9లక్షల 36 వేలు అందించారు. ఈ సందర్భంఆ కరీంనగర్ డెయిరీ చైర్మన్ చలిమెడ రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ.. పాడి రైతుల కొరకు ఏర్పాటు అయిన కరీంనగర్ డెయిరీలో అనేక సంక్షేమ కార్యక్రమాలు ఏర్పాటు



చేస్తున్నామన్నారు. నాణ్యమైన పాలను సేకరించి వినియోగదారులకు అంధించడమే తమ ధ్యేయం అన్నారు. పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న కరీంనగర్ డెయిరీని రైతులు ఆదరించి, పాలసేకరణను పెంచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డెయిరీ డైరెక్టర్లు ఎ.నారాయణరెడ్డి, ఎం.రాజు, ఎ.రమాదేవి, యూనిట్ మేనేజర్లు జి.రవీందర్, సిహెచ్.నాగయ్య, కె.శ్రీనివాస్‌రెడ్డి, జి.రవీందర్‌రావు, అసిస్టెంట్ మేనేజర్లు, గ్రామ పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి మండల ఎస్‌జిఎఫ్ బాలికల క్రీడా పోటీలు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** పురపాలక సంఘం చైర్మన్ రుద్రరాజు, ఎంపీపీ పి.శ్రీలత, అల్ఫోర్స్ విద్యాసంస్థల నిర్వాహకులు వి.మల్లారెడ్డి, ఇతర ఎన్‌జిఎఫ్ ప్రతినిధులతో కలిసి కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో కొత్తపల్లి మండల ఎస్‌జీఎఫ్ అండర్ 14, 17 బాలికల ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ ఎంపిక పోటీలకు ముఖ్యఅతిధులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడల ద్వాఆర విద్యార్థులకు ఎన్నో లాభాలు కలుగుతాయని, పోటీ తత్వాన్ని రెట్టింపు చేయడంలో కీలకంగా వ్యవహరిస్తుందని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థలు విద్యారంగంతో పాటు క్రీడా రంగానికి ప్రాధాన్యత ఇవ్వడం చాలా గొప్ప విషయమని చెప్పారు. వెన్నంటి ఉంటు ప్రోత్సాహాన్ని అందిస్తున్న డాక్టర్ వి.నరేందర్‌రెడ్డికి ప్రత్యేకంగా దన్యవాదాలు తెలిపారు. ఈ ఎంపిక పోటీలలో సూమరు 13 పాఠశాలల నుండి 300 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. 6 టీంలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఎన్ మండల కార్యదర్శి లక్ష్మణ్,




జి.సత్యనారయణ, కె.రాంరెడ్డి, టి.శ్రీనివాస్, హరీష్, పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, పాఠశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మీ అడుగుజాడల్లో నడిస్తే సరి లేకుంటే బలి

**- కరీంనగర్ అధికార పార్టీ నేతల తీరు**

**- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి**




**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** రాష్ట్రంలో అధికార పార్టీ నాయకులు కనుసన్నల్లో ఉంటే ఏలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకైనా పాల్పడవచ్చు అని, లేదంటే మాత్రం జైలు పాలు కావల్సిందే అన్నట్టుగా సాగుతోందని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజిరెడ్డి ఆరోపించారు. ప్రధానంగా కరీంనగర్‌లో ఈ పరిస్థితి మరీ ఎక్కువగా ఉందని, గులాబి జెండా మోసేటోళ్లకు ఓ న్యాయం, జెండాకు దూరంగా ఉన్నవారికి మరో న్యాయం అన్నట్టుగా తయారైందని విమర్శించారు. దాదాపు ఏడాది క్రితం కరీంనగర్‌లో రేషన్ బియ్యం అక్రమ దందా చేసేవారిపై కఠినంగా వ్యవహరిస్తామని, అప్పటి పోలీసు కమిషనర్ వి.సత్యనారాయణ మీడియా ముందు ప్రకటించారు. మంత్రి గంగుల కమలాకర్ కూడా ఈ వ్యవహారంపై సీరియస్‌గా తీసుకోవాలని ఆదేశించారని కూడా వెల్లడించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్, గంగిరెడ్డి, రామకృష్ణతో పాటు పలువురిపై పీడీ యాక్టు పెడ్తామని కూడా సీపీ సత్యనారాయణ ప్రకటించారు. వారిపై సీపీ చేసిన వ్యాఖ్యల ఆధారంగా ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడానికి కారణం ఏంటోనన్నది ప్రజలు కూడా గమనించాలని వేడుకుంటున్నామని అన్నారు.

## సమస్యలకు నిలయంగా 10వ డివిజన్

**- పైడిపల్లి రాజు, నాల్యపట్ల రాజు**

**కరీంనగర్ జిల్లా,ప్రభాతవార్త:** 10వ డివిజన్ సమస్యలకు నిలయంగా మారిందని, డివిజన్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిపిఐ 10వ డివిజన్ కార్యదర్శి పైడిపల్లి రాజు, కట్ట రాంపూర్ కార్యదర్శి న్యాలపట్ల రాజులు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. 10వ డివిజన్‌లో ప్రతిపక్ష కార్పొరేటర్ ఉన్నాడని, నిధులు కేటాయించకుండా అలసత్వం చేస్తున్న మేయర్ సునీల్ రావు వైఖరి సరి అయింది కాదని విమర్శించారు. కరీంనగర్ నగరంలోని 10వ డివిజన్‌లో అనేక సమస్యలు ఉన్నాయని, డివిజన్ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని, దీనిని మార్చాల్సిన ప్రజాప్రతినిధులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని వారు ఆక్రోషం వ్యక్తం చేశారు. వెంటనే 10వ డివిజన్‌లోఉన్న సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.




## వ్యక్తిగత పరిశుభ్రత - ఆరోగ్య భద్రత అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి**



**కరీంనగర్ ప్రభాతవార్త:** కిషోర్ బాలికలలో వ్యక్తిగత పరిశుభ్రత ఆరోగ్య భద్రత కొరకు నిరంతర అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అన్నారు. బుధవారం యూనిసెఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశం మందిరంలో రాష్ట్రంలో మొట్టమొదటిసారి ఏర్పడిన జిల్లా స్థాయి ఋతు పరిశుభ్రత కమిటీ మొదటి సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భావితరాలకు వారసులైన కిషోర్ బాలికలు సురక్షితంగా, శుభ్రంగా ఉంటేనే, భావితరం బాగుంటుందని అన్నారు. జిల్లాలో వివిధ శాఖల నుండి 100 మంది చురుకైన మహిళలను ఎంపిక చేసుకొని వారికి వ్యక్తిగత-రుతుస్రావ పరిశుభ్రతపై మాస్టర్ ట్రైనర్స్‌గా శిక్షణ ఇచ్చి, వారి ద్వారా 2500 మంది కిశోర బాలికలకు, మహిళలకు డిసెంబర్ నెలాఖరులోగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించుటకు కార్యాచరణ ప్రణాళిక తయారు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో చివరగా కార్యక్రమానికి సంబంధించిన ప్రచార చార్టులను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ డిఆర్ఓ పవన్‌కుమార్, డిఆర్డిఓ శ్రీలత, పిడి మెప్మా రవీందర్, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి నతానియల్, యూనిసెఫ్ ప్రాజెక్టు సమన్వయకర్త కిషన్ స్వామి పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## స్వాతి కట్టాను అభినందించిన శాతవాహన విశ్వవిద్యాలయం బృందం



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** శాతవాహన విశ్వవిద్యాలయం, డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ నుండి స్వాతి కట్ట, రీసెర్చ్ స్కాలర్ డాక్టర్ డి.హరికాంత్ హెడ్ అండ్ చైర్మన్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ గైడ్ షిప్‌లో ఇంపాక్ట్ అఫ్ ఆర్గనైజ్డ్ రిటైలింగ్ ఆన్ అనార్గనైజ్ రిటైలింగ్ ఆఫ్ తెలంగాణ స్టేట్ విత్ రిఫరెన్స్ టు కన్స్యూమర్ పర్స్పెక్టివ్ అనే అంశంపైన పరిశోధన నిర్వహించినందుకు పిహెచ్‌డిని అందజేసినట్టు ఎగ్జామినేషన్ బ్రాంచ్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ ఎన్.వి. రంగప్రసాద్ పత్రిక ప్రకటనలో తెలిపారు. శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ సంకసాల మల్లేష్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఏం.వరప్రసాద్, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎన్‌వి రంగ ప్రసాద్, డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ విభాగాధిపతి, చైర్మన్ బోర్డు ఆఫ్ స్టడీస్ డాక్టర్ డి.హరికాంత్, ఇంచార్జ్ లైబ్రేరియన్ రతన్ జ్యోతి, స్వాతి కట్టాను అభినందించారు. అలాగే కామర్స్ అధ్యాపకులు ప్రొఫెసర్ కే.సాయిలు, డాక్టర్ కంచు తిరుపతి, డాక్టర్ బి.పరుశురామ్, నరేష్, బిజినెస్ మేనేజ్మెంట్ విభాగ్యపతి డాక్టర్ మనోహర్, డాక్టర్ టి.కృష్ణకుమార్, డాక్టర్ మనోజ్‌కుమార్, డాక్టర్ బి.అనూష స్వాతి కట్టకు శుభాకాంక్షలు తెలిపారు.

## బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలి

**- బీసీ సంఘాల నేతలు డిమాండ్**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఓబీసీ బిల్లును పార్లమెంట్‌లో తక్షణమే ఆమోదించాలని బీసీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం కరీంనగర్‌లో బీసీ సంఘాల సమన్వయకర్త బిజిగిరి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీసీ సంఘం నేతుల మాట్లాడుతూ.. చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ల బిల్లును ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. త్వరలో కరీంనగర్ జిల్లాలో ఉమ్మడి జిల్లా బీసీ నేతలతో కలుపుకొని సదస్సు ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత గౌడ సంఘం యూత్ అధ్యక్షుడు గోడిశాల రమేష్ గౌడ్, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర యూత్ అధ్యక్షుడు సర్దార్ రణధీర్ సింగ్ రాణా, కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి ఐలయ్య, పద్మశాలి సంఘం ప్రతినిధి వొడ్నాల రాజు, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు సదానందం, ముదిరాజ్ సంఘం నాయకులు కొలిపాక శ్రీనివాస్, బీసీ సంఘాల నేతలు ఆంజనేయ స్వామి, సన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పంటలపై రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ అధికారులు

రుద్రంగి, ప్రభాత వార్త:



జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో గురువారం రైతు వేదిక రుద్రంగి మండలంలో వ్యవసాయంలో సమాచార ప్రసార సాంకేతిక పరిజ్ఞానం, మొబైల్ అనువర్తనాల మీద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఏరువాక కేంద్రం, కరీంనగర్ కో ఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డిలు ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని వివరిస్తూ వాతావరణ సంబంధిత అంశాలను, చీడ పీడల యాజ మాన్యం, మార్కెట్ సంబంధిత అంశాల గురించి ఉన్న చోటనే మొబైల్ ని ఉపయోగించి సమాచా రాన్ని ఏ విధంగా పొందాలో రైతులకు వివరిం చారు. అదే విధంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి ప్రసారమవుతున్న పిజెటిఎస్ఏయు - అగ్రికల్చరర్ వీడియోస్ పేరుతో ఉన్న యూట్యూబ్ ఛానెల్ గురించి, చేను కబుర్లు అను రేడియో కార్యక్రమం గురించి అవగాహన కల్పించారు. అలాగే వ్యవసాయంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా డిజిటల్ వీడియో ఉపయోగించి అధునాతన సమాచారాన్ని పొందా లని వివరించారు. అదే విధంగా మొబైల్ అనువర్తనాలు, పోర్టల్స్ ని ఉపయోగించి వాతా వరణ సంబంధిత విషయాలను తెలుసుకునే విధానాన్ని రైతులకు వివరించారు. తదనంతరం ప్రస్తుత పరిస్థితుల్లో వివిధ పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ, ము ఖ్యంగా మొగి పురుగు నివారణకు చేపట్ట వలసిన చర్యలను తెలిపారు. పిలక దశలో మొగి పురుగు ఆశిస్తే మొక్కలు ఎండి చనిపోతాయి. చిరు పొట్ట దశలో తెల్ల కంకులు ఏర్పడుతాయి. ఉధృతి ఎక్కువగా ఉంటే కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 400గ్రా. ఎకరానికి లేదా క్లోరాంత్రనిలిప్రోల్ 60మి.లి ఎకరానికి పిచికారి చేసుకోవాలి. అలాగే అధిక వర్షాల వలన ప్రత్తిలో పారవిల్ట్ గమనించడం జరిగింది. దీని నివారణకు ప్రత్తి పంటలో ఆగి ఉన్న నీటిని కాలువల ద్వారా బయటికి పంపించి కాపర్ ఆక్సిక్లోరైడ్ మందుని 3 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలుపుకుని మొక్క మొదళ్ళు తడిచే విధంగా పిచికారి చేయాలి. అలాగే 19:19:19 లేదా 13:0:45 వంటి పోషకాలను కూడా పిచికారి చేసినట్లయితే ప్రతి మొక్కలు తొందరగా కొలుకుంటాయి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు జ్యోతి, విజయ్, రావెప్ విద్యార్థినులు, రైతులు పాల్గొన్నారు.



## గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులకు మహా అన్నదానం

జమ్మికుంట, ప్రభాత వార్త:



గణపతి ఉత్సవాలలో భాగంగా గురువారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని గణేష్ నగర్ లో మహా గణపతి అన్నదాన కార్యక్రమం ఠాగూర్ రాజేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజల అందరిపై ఉండాలని సుఖ సంతోషాలతో భోగభాగ్యలతో పాడి పంటలతో అందరూ చల్లగా ఉండాలని ఆ భగవంతుని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లపు రవి, ఠాగూర్ రాకేష్, కైలాసకోటి గణేష్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట వాసికి నేషనల్ ఫోటోగ్రఫీ అవార్డు..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెంకు చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ పొనగంటి రాజుకు నేషనల్ స్థాయిలో ఎఫ్ఐసి రిబన్ అవార్డు సొంతం చేసుకున్నాడు. సెకండ్ హెచ్‌సిసి హిమాలయన్ కెమెరా క్లబ్ వారు నిర్వహించిన నేషనల్ ఫోటోగ్రఫి కాంటెస్ట్‌లో పొనగంటి రాజు తీసిన వెడ్డింగ్ ఫోటోకు సర్టిఫికెట్ ఆఫ్ మెరిట్ అవార్డు వచ్చింది. ఇందులో వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 360 మంది పాల్గొనగా, రాజు తీసిన హ్యాపి మూమెంట్ అనే ఫోటోకు అవార్డు రావడం పట్ల జమ్మి కుంట మండల, మోత్కులగూడెం ఫో టోగ్రాఫర్లు, ప్రజలు రాజుని అభినందించారు. తాను తీసిన వెడ్డింగ్



ఫోటోగ్రఫికి అవార్డు రావడం పట్ల రాజు సంతోషం వ్యక్తం చేస్తూ, నా ప్రతిభను గుర్తించిన హెచ్‌సిసి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

# క్రీడలు స్ఫూర్తితో ఆడాలి..

**- బిసి వెల్ఫేర్ డైరెక్టర్ రాం రెడ్డి**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

కమలాపూర్ మండలం ఎంజెపి బాయ్స్ పాఠశాల యందు ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి క్రీడలను బిసి వెల్ఫేర్ డైరెక్టర్ రాంరెడ్డి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ సంజీవ్, డిసివో సరిత, ఎంజెపి బాయ్స్, గర్ల్స్ ప్రిన్సిపాల్‌లు మల్లయ్య, ప్రపుల్ల దేవిలు ఏర్పాటు చేయగా, బిసి వెల్ఫేర్ డైరెక్టర్ రాంరెడ్డి, సిఐ సంజీవ్ జాతీయ పతాకాన్ని మరియు క్రీడాల జెండను ఎగురవేసి దీపాలంకరణ చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బిసి వెల్ఫేర్ డైరెక్టర్ రాంరెడ్డి, సిఐ సంజీవ్‌లు మాట్లా డుతూ విద్యార్థులు క్రీడలను స్ఫూర్తితో ఆడాలని అన్నారు. పిఈటీలు ఆటలను షెడ్యూలు ప్రకారం పార్షియాలిటీ లేకుండా ఉండేవిధంగా ఆటలను ఆడించాలని కోరారు. విధ్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యం సాధించాలని సూచించారు. క్రీడల్లో అలవర్చుకునే స్నేహభావం ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, శ్రద్ధ పెరుగుతాయన్నారు. విద్యార్థులు రాష్ట్ర జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఎంజెపి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పిఈటిలు, ఉపాధ్యా యులు, విధ్యార్థులు పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన యుప్ టివి అధినేత ఉదయానందన్ రెడ్డి

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లికి చెందిన రమా శ్రీనివాస్ దంపతుల కుమారుడు సాయిచందుపై చదువుల కోసం యుప్ టివి అధినేత పాడి ఉదయానందన్ రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. పాడి ఉదయనందన్ రెడ్డిని నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి సాయి చందు తల్లిదండ్రులు రమా శ్రీనివాస్ కలిసి తమ కుటుంబ ఆర్థిక పరిస్థితులను వివరించగా వెంటనే స్పందించి సాయిచందు పై చదువుల కోసం తన అనుచరులచే రూ. 15వేలను తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి. అబ్దుల్ హామీద్, వీణవంక మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య యాదవ్, వెన్నంపల్లి నారాయణ, దాసారపు లోకేష్, అమృత ప్రభాకర్, మంతెన శ్రీధర్, దూలం అంజి, సమిండ్ల చిట్టి, దసారపు వంశీకృష్ణ, చిన్నాల శ్రీకాంత్, తాళ్ళపల్లి కుమారస్వామి, సిరిగిరి శేఖర్, బుర్ర సాగర్, బొంగోని ప్రశాంత్, సంతోష్, అఖిల్, ఉమేష్ పటేల్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ముప్పిరితోటలో ఉచిత వైద్య శిబిరం

ఎలిగేడు,ప్రభాతవార్త :



వైరల్ ఫీవర్ తో బాధపడుతున్న ముప్పిరితోట గ్రామంలో గురువారం దూళికట్ట వైద్యాధికారి డాక్టర్ శ్రావణి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 82 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి రక్త నమూనాలను సేకరించారు. జ్వరంతో బాధపడుతున్న వారికి ఉచితంగా మందులను అందజేశారు. ఇంటింటికి ఫీవర్ సర్వే చేయించి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగహన కల్పించారు. విష జ్వరంతో బాధపడుతూ జితేందర్ మృతి చెందడంతో జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు ఉచిత శిబిరాన్ని నిర్వహించారు. గ్రామపంచాయతీ పాలకవర్గం వెంటనే స్పందించి శానిటేషన్ బ్లీచింగ్‌తో పాటు దోమల స్ప్రే చేయించారు. వైద్య శిబిరాన్ని జిల్లా ప్రోగ్రామ్ అధికారి రాజమౌళి సందర్శించి పారిశుద్ధ్యం శానిటేషన్ నిర్వాణపై అడిగి తెలుసుకున్నారు. మృతుని ఇంటికి వెళ్లి పరామర్శించి జ్వరంతో బాధపడుతున్న వారు పెద్ద సిబ్బందిని సంప్రదించి పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఐలయ్యయాదవ్,సిహెచ్ఓ ఉమామహేశ్వర్,హెల్త్ సూపర్వైజర్లు లక్ష్మీనారాయణ,నాగమణి,ఎఎన్ఎం దేవేంద్ర,లత, ఆశలు,కళావతి, శారధ,స్వప్నలు పాల్గొన్నారు.

## భారత ఆహార సంస్థను సందర్శించిన మీడియా ప్రతినిధులు..

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలో గల భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ) డిపోను గురువారం కరీంనగర్ జిల్లా మీడియా ప్రతినిధులు సందర్శించారు. ఈ సందర్భంగా భారత ఆహార సంస్థ డిపో మేనేజర్ వి. కుళ్ళాయప్ప నాయక్ మీడియా ప్రతినిధులకు భారత ఆహార సంస్థ గూర్చి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే వారు అక్కడ జరుగుతున్న ధాన్యం సేకరణ విధానం, శాస్త్రీయ పద్ధతిలో భద్రపరిచే విధానం, ఆహార ధాన్యాల సరఫరా, ఆహారధాన్యాల పోషణీకరణ, ఆహార భద్రత కొరకు తీసుకుంటున్న చర్యల గురించి విపులంగా వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికలు, టివి ఛానెల్ ప్రతినిధులు హజరై భారత ఆహార సంస్థ ఆవశ్యకత గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థకు సంబంధించిన క్వాలిటీ మేనేజర్ ప్రకాష్, ఇతర మేనేజర్లు శ్రీధర్, వెంకట నారాయణ, ఆనంద్, భారత ఆహార సంస్థ సిబ్బంది, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త.

స్థానిక మనో చైతన్య మానసిక వికలాంగుల కేంద్రంలో గురువారం విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గాండ్ల శ్రీవాణి జయంతి సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కలువల సంజీవ్, ఫౌండేషన్ బాధ్యులు ఎడెల్లి శ్యాం, కుటుంబ సభ్యులు చెలుకలపల్లి సతీష్, శిరీష, గాండ్ల శ్రీనివాస్, విజయమ్మ, సుష్మ తదితరులున్నారు.

# భూకబ్జాలకు పాల్పడితే ఖబర్దార్

- చట్టం ఎవ్వరినీ ఉపేక్షించదు జర జాగ్రత్త
- ల్యాండ్ మాఫియాలకు ఎసిపి తుల శ్రీనివాస రావు వార్నింగ్

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో భూ అక్రమణలకు పాల్పడితే ఎవ్వరినయిన చట్టం ఉపేక్షించదని, చట్టపరమైన చర్యలు తప్పవని గోదావరిఖని ఎసిపి తులా శ్రీనివాస రావు హెచ్చరించారు. ఈ ప్రాంతంలో భూతగాదాల విషయంలోఇక్కడ ఎప్పుడో ఒక హత్య జరిగింది. ఈ సంవత్సరంలో జనవరి 29వ తేదీన ఒక హత్య జరిగిందని, అది కూడా పూర్తిగా వ్యక్తిగత కక్షలతో మంథని సుమన్ అనే యువకుడు హత్యకు గురయ్యాడని ఆయన వివరించారు. గత రెండు రోజుల క్రితం ఇక్కడి ఎన్టీపీసీ ప్రాంతంలోని కాజిపల్లి గ్రామానికి చెందిన మేకల లింగయ్య ఆయన కుటుంబీకులతోనే హత్య చేయబడ్డాడని, ఇలా హత్యల వలన వచ్చేది ఏమీ లేదని, హత్యల వలన రెండు కుటుంబాలకు నష్టమే తప్ప ఎవరికీ ఏ విధమైన లాభం లేదని గమనించాలని ఆయన ఆ ఇరువర్గాల కుటుంబీకులకు సూచించారు. రెండు రోజుల క్రితం ఎన్టీపీసీలో జరిగిన మేకల లింగయ్య హత్య కేసు కూడా అది కేవలం తన ఎదుగుదలకు తన దూరపు బంధువైన మేకల లింగయ్య అడ్డొస్తున్నాడని, వ్యక్తిగత ద్వేషంతోనే తప్ప ఇద్దరి మధ్య రియల్ ఎస్టేట్ వ్యాపారంలో హత్యకు దారి తీసే అంతటి శత్రుత్వం లేకపోవడం గమనించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు. అలాగే చిన్న చిన్న కారణాలతో క్షణికావేశానికి పోయి ఆ క్షణికావేశంలో భౌతిక దాడులకు పాల్పడి ప్రాణాలు తీయడం వల్ల ఇరు కుటుంబాలకు నష్టమే తప్ప ఎవరికీ ఏ రకంగానూ మంచి జరగదని, బాధితుల కుటుంబం ఇంటి కుటుంబ సభ్యుని కొల్పోయి కకావికలం కాగా, దాడికి పాల్పడ్డ వారు జైలుకు వెళ్లి వారి కుటుంబం కూడా రోడ్డున పడే పరిస్థితి వస్తుందని ఆయన హితవు చెప్పారు. అంతేగాకుంగా



ఎవరైనా పేద, మధ్య తరగతికి చెందిన వారు తమ గృహ అవసరాలకు లేక, వ్యక్తిగత అవసరాలకు భూములు కొనుగోలు చేసుకున్న సందర్భంలో ఎవరైనా ముఠాగా ఏర్పడి బెదిరింపులకు పాల్పడిన, కొన ౖ స్థలం కబ్జాలకు పాల్పడిన బాధితులు నిస్సం కోచంగా నిర్భయంగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లయితే చట్ట పరంగా వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని, పేద వారికి ఎసిపి భరోసా ఇచ్చారు. అంతేగాకుండా భూ కబ్జాలకు పాల్పడే వారు, సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే ఎవరైనా వారి ప్రవర్తన మార్చుకోవాలని, మార్చుకోని ఎడల వారిపై చట్టపరంగా తీసుకునే చర్యలకు సిద్ధంగా ఉండాలనని, పిడి యాక్ట్ అమలుకు కూడా సంకోచించబోమని, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఎసిపి హెచ్చరించారు.

## బిజెపి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం


చందుర్తి, ప్రభాతవార్త.

దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన వేములవాడ రాజన్న ఆలయ నిధులు ఐదు కోట్ల రూపాయలు వేరే ప్రాంతానికి మళ్లించినందుకు టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుండగా, ఇందుకు నిరసనగా గురువారం బిజెపి నాయకులు చందుర్తి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ రాజన్న ఆలయం చాలా శక్తివంతమైందని, రాజన్నకు శతగోపం పెట్టిన కెసిఆర్‌కు ఆ భగవంతుడే శిక్ష విధిస్తాడని అన్నారు. కెసిఆర్ కుటుంబం రాష్ట్ర సొమ్ము దోచుకొని రాష్ట్రాన్ని అప్పుల ఊభిలోకి తోసేస్తుందని అన్నారు. రాజన్న నిధులు ఇతర ప్రాంతాలకు మళ్లిస్తే బిజెపి పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్, ప్రధాన కార్యదర్శి చిర్రం తిరుపతి, నాయకులు గడిగొప్పుల జీవన్, అంబాల శ్రీకాంత్, బందెల వెంకటేష్, లక్కర్స్ శశి కుమార్, మార్త రాజు, తిప్పని సతీష్, మేడిశెట్టి శ్రీహరి, మెంగని శ్రీనివాస్, అత్తెన మహేందర్, మోతుకుపల్లి తిరుపతి, కాసారపు గౌతం, లింగంపల్లి రాజు తదితరులున్నారు.



## గోమాతలో సకల దేవతలు కొలువై ఉంటారు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



గోమాతలో సకల దేవతలు కొలువై ఉంటారని పురోహితులు శంకర్ శర్మ అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గాంధీనగర్‌లో గోమాత పూజ నిర్వహించారు. గాంధీనగర్‌లో గత 45 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు నాల్గవ రోజులో భాగంగా గోపూజ నిర్వహించగా, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని గోమాత ఆశీస్సులు పొందారు. గోమాత చుట్టూ ప్రదక్షిణాలు చేశారు. పూజారి శంకర శర్మ మాట్లాడుతూ హైందవ సంప్రదాయం ప్రకారం హిందువులు పూజించే 33 కోట్ల దేవత మూర్తులు గోమాతలో కొలువై ఉంటారని అన్నారు. గోమాతను పూజిస్తే దేవతలందరినీ పూజించినట్లు అని, ప్రతీ ఒక్కరూ గోమాతను పూజించాలని అన్నారు. గోమాతకు ప్రజలు గరిక, బెల్లం, నువ్వులు, నైవేథ్యంగా పెట్టి వస్త్రంతో గోమాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ ఉద్యమ కెరటం కొండా లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపిపి చిలుక పెంటయ్య ఆధ్వర్యంలో వేడుకలను చేపట్టారు. ఈ సందర్భంగా చిలుక పెంటయ్య మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు వెంగల కృష్ణ హరి, చిలుక దేవరాజమ్మ, బిల్ల నరేష్, ఆడేపు అంజయ్య, నడిగడ్డ అశోక్, అడ్డగట్ల పోశెట్టి, నడిగట్ల సత్యం, ఆడేపు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవాలలో డీజేలను వాడితే కఠిన చర్యలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

వినాయక చవితి ఉత్సవాల్లో డీజేలను వాడినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని సుల్తానాబాద్ ఎస్ఐ విజేందర్ రెడ్డి డీజే నిర్వహకులను హెచ్చరించారు. సుల్తానాబాద్ మండలంలోని డీజే నిర్వహకులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాలలో డీజేలను నిషేధించడం జరిగిందని నిర్వహకులకు ఎస్ఐ వివరించారు. ఎక్కడైనా డీజేలు నిర్వహిస్తున్నట్లు కనిపించినట్లయితే కఠిన చర్యలతోపాటు డీజేలను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు. ముందస్తు చర్యలలో భాగంగా డీజే నిర్వహకులను తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు.

# పెద్దపల్లి వార్త

## 17 మందికి కారుణ్య ఉద్యోగ నియామకపు ఉత్తర్వుల అందజేత

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో మెడికల్ ఇన్‌వాలిడేషన్, చనిపోయిన ఎన్‌సిడబ్ల్యూఎ ఉద్యోగుల డిపెండెంట్స్ 17 మందికి కారుణ్య నియామక ఉద్యోగ ఉత్తర్వులు యాజమాన్యం నుంచి జారీ కాగా, గురువారం స్థానిక జిఎం కార్యాలయం ఆవరణలో జిఎం చింతల శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. ఇప్పటి వరకు ఆర్జీ 1 ఏరియాలో 1397 మందికకి కారుణ్య నియామక ఉత్తర్వులు అందించటం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం కారుణ్య నియామకపు ఉత్తర్వులు అందుకున్న వారిలో ఒక మహిళ, 16 మంది పురుషులున్నారని, వీరికి ఆర్జీ 1 ఏరియాలోనే పోస్టింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. నూతనంగా జాయిన్ కాబోతున్న ఉద్యోగులు సింగరేణి సంస్థ అభివృద్ధికి పాటు పడాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం రాంమోహన్, ఎజిఎం పర్సనల్ సిహెచ్.లక్ష్మినారాయణ, సిఎంఓఎఐ ప్రతినిధి శ్రావణ్ కుమార్, యూనియన్ నాయకులు గంద్ర దామోదర్ రావు, ఆరెల్లి పోశయ్య, ఎండి.ఖయ్యూం, కె.సదానందం, మెండే శ్రీనివాస్, ఆకుల హరిణ్, ఆంజనేయ ప్రసాద్, హనుమంత రావు తదితరులున్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



ఇటీవల స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన మండల స్థాయి పోటీలలో సత్తా చాటి జోనల్ స్థాయికి ఎంపికైన విద్యార్థులు అండర్ 17 విభాగంలో కబడ్డీలో కె.అజయ్, షాట్ ఫుట్ అండ్ లాంగ్ జంప్‌లో మహేష్, వాలీబాల్‌లో సిద్ధార్థ, అండర్ 17 బాలికల విభాగంలో వాలీబాల్‌లో హన్సిక, ఖోఖోలో అక్షిత, అండర్ 14 బాయ్స్ విభాగంలో కబడ్డీలో సాయికిరణ్, వాలీబాల్‌లో సాయిచరణ్, అండర్ 14 గర్ల్స్ విభాగంలో కబడ్డీలో శ్రీనిధి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ గేమ్స్‌లో రామగుండంలో జరిగిన అండర్ 14 లాంగ్ జంప్‌లో సాత్విక్ జిల్లా స్థాయిలో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయిలో ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జోనల్ స్థాయికి, రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులను ఫిజికల్ డైరెక్టర్ వెంకట లక్ష్మిలను కళాశాల ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్ అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పిల్లలు చదువుతోపాటు క్రీడల పట్ల కూడా ఆసక్తి పెంచుకోవాలని, అలాగే క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహద పడుతాయని, ప్రభుత్వ ఉద్యోగాలలో క్రీడాకారులకు ప్రత్యేక అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు.

## గణేష్ మండపం వద్ద అల్లాడి పూజలు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని నాల్గవ వార్డులో రాజన్న యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గురువారం కుంకుమ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ సెస్ చైర్మన్ అల్లాడి రమేష్ గణేషునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అల్లాడి రమేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడి పంటలు పండాలని భగవంతున్ని వేడుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మినారాయణ, నాయకులు మాడిశెట్టి ఆనందం, సతీష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సహజ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలి

చొప్పదండి ప్రభాతవార్త: గర్భిణీ స్త్రీలు సహజ ప్రసవాలకు ప్రాధాన్యత ఇస్తే ఆరోగ్యంగా ఉంటారని ఎంపిపి చిలుక రవీందర్ ఐసిడిఎస్ గంగాధర ప్రాజెక్టు సిడిపిఒ కస్తూరి అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణమాసంలో వారు పాల్గొని మాట్లాడారు. ఆపరేషన్ చేయిస్తే అనారోగ్య సమస్యలు ఉత్పన్నమౌతాయనిఅన్నారు. ఈ సందర్భంగా పోషక ఆహార ప్రాధాన్యత వ్యక్తిగత పరిసరాలు పరిశుభ్రత తల్లిపాల ప్రాముఖ్యతపై మహిళలకు గర్భిణీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య, ఎసిడిపిఒ సౌందర్య, సూపర్‌వైజర్ రమాదేవి, గ్రామ కార్యదర్శి రాజమల్లయ్య, వార్డ సభ్యులు కట్ల అపర్ణ, కుక్కల స్వప్న, ఎఎన్ఎం ఆశా వర్కర్లు, అంగన్‌వాడి ఉపాధ్యాయులు లక్ష్మి, శైలజ, అమృత, మణిషా, సరోజిని, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు పిల్లలకు అన్నప్రసాన అక్షరభ్యాస కార్యక్రమాలను నిర్వహించారు.



# గణేష్ నవరాత్రి ఉత్సవాలలో నిర్వాహకులు జాగ్రత్తగాపాటించాలి

గంగాధర ప్రభాతవార్త: గంగాధర మండలంలోని గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఏర్పాటు చేసుకున్న మండపాల నిర్వాహకులు మండపాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలనిగంగాధర ఎస్సై వుల్లా అబిలాష్ తెలిపారు. మండల నిర్వాహకులతో గురువారం సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ మండపాల వద్ద అవాంచనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన దీపారదన లో జాగ్రత్తగా ఉండలన్నారు. మంటపాల వద్ద పేకాట ఆడడం మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తించడం జరిగితే చట్టపరమైన చర్యలు ఉంటాయని అన్నారు. మండపాలను అన్ని రకాల అనుమతులతోనే నిర్వాహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వినాయక మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.



## గణేష్ మండపాలలో హనుమాన్ చాలిసా పారాయణం

చొప్పదండి ప్రభాతవార్త: చొప్పదండి పట్టణంతోపాటు మండల పరిధిలో ఏర్పాటు చేసిన అన్ని గణేష్ మండపాలలో ఈనెల 23, 26 తేదిలలో సాయంత్రం 7 గంటలకు హనుమాన్ చాలిసా పారాయణం నిర్వహించాలని విశ్వహిందూ పరిషత్ అద్యక్షులు పడకంటి కృష్ణ కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చొప్పదండి పట్టణంలో 60కిపైగా గణేష్ మండపాలు ఏర్పాటు చేశారని గణనాథున్ని భక్తి శ్రద్దలతో పూజిస్తూ మంగళవారం, శనివారం హనుమాన్ చాలిసా పారాయణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి అద్యక్షులు ఎన్నం మునిందర్, విశ్వహిందూ పరిషత్ నాయకులు పొన్నాల తిరుపతి, దండే మహేష్, అనుకారి సాయిక్రిష్ణ, ఇప్పనపల్లి రాజేశం, మురళి, రమేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాపూజీ వర్ధంతి వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త: వీణవంక మండలంలోని వల్భాపూర్ గ్రామంలోని పద్మశాలి సంఘం, మండల పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి రాజగోపాల్ ఆధ్వరీ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. దీనికి ముఖ్య అతిధిగా హుజరైన జమ్మికుంట పట్టణానికి చెందిన మాజీ జడ్‌పిటిసి అరుకాల వీరేశం లింగంను కులస్థులు ఘనంగా సన్మానించారు. అనంతరం వీరేశలింగం మాట్లాడుతూ తెలంగాణ సాధనకు ఎంతో కృషి చేశాడని, ఇలాంటి వ్యక్తి పద్మశాలి కుటుంబంలో జన్మించడం మనకు గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో గాదె గుణసాగర్, ఒడ్డేపల్లి శ్రీనివాస్, వెంకట్ రాజం, సంపత్, సదయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఏ,బి,సి,డి వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలి

ఓదెల, ప్రభాత వార్త:



పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ గోషిక నర్సింగ్ మాదిగ మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మార్పీఎస్ ఏ,బి, సి,డి వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని మెమోరండం అందజేశారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో అఖిల పక్షాన్ని ఢిల్లీకి పంపాలని కోరుతూ మాదిగ రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బిఎన్ రమేష్ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ గోషిక నర్సింగ్ మాదిగ ఆధ్వర్యంలో మెమోరండం అందజేశామని ఆయన తెలిపారు. వారి వెంట కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ పాతకాల సదయ్య మాదిగ, బోయిని సదయ్య మాదిగ, జి. చంద్రయ్య పాల్గొన్నారు.

## మల్లాపూర్ గ్రామంలో పోషకాహార వారోత్సవాల కార్యక్రమం

గంగాధర ప్రభాతవార్త:



గంగాధర మండలంలోని మల్లాపూర్ గ్రామంలో పౌష్టికాహార వారోత్స వాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లాపూర్ నడిపల్లి అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భిణులకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. రోజుకు సరిపడా ఐరన్, కాల్షియం, అయోడిన్ ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ ఆకుల శంకర్, అంగన్‌వాడి సూపర్‌వైజర్ రమాదేవి, టీచర్స్ కవిత, రమణ, అయా, శైలజ, ఆశ, శారద, మహిళలు,గర్భిణీలు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

## ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని రద్దు చేసిన ముదిరాజ్ కులస్థులు

జూలపల్లి,ప్రభాతవార్త : చేప పిల్లల పంపిణీ రద్దు చేశారు. ఈ మేరకు గురువారం రోజున జూలపల్లి మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ముదిరాజ్ కులస్థులకు ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని రద్దుచేయడం జరిగింది. ఈ చేప పిల్లలకు నాణ్యత సరిగ్గా లేదని ముదిరాజ్ కులస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎడి భాస్కర్,కాంట్రాక్టర్ పండుగ శ్రీనివాస్‌లు కంటే తక్కువ నాణ్యత ఉన్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా డైరెక్టర్ కనకట్ల స్వామి,మండల అధ్యక్షులు జెట్టి సతీష్,విలేజ్ అధ్యక్షులు బొజ్జ కనకయ్య, చాగంటి రవి,రాయలవేణి సంపత్,కొమురయ్య, విలేజ్,డైరెక్టర్ కనకట్ల శ్రీనివాస్,జెట్టి వెంకటేశం,కనకట్ల కొండయ్య, దావల రాజయ్య, జెట్టి సంపత్,కనకట్ల ఆంజనేయులు,ముదిరాజ్ కులస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా కట్ట మైసమ్మకు బోనం సమర్పణ

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త : మండలంలోని వెల్లుల్ల గ్రామంలోని కట్టమైసమ్మ తల్లికి గ్రామాభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంటలు సమృద్ధిగా పండాలని, అందరూ ఆయూరారోగ్యాలతో సుఖ సంతోషంగా జీవించాలని మైసమ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించినట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటి అధ్యక్షుడు తోగిటి అంజయ్య, కమిటి సభ్యులు రాజరెడ్డి, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## ఘనంగా కొండా లక్ష్మణ్ వర్ధంతి

చొప్పదండి ప్రభాతవార్త:



స్వర్గీయ కొండ లక్ష్మణ్‌బాపూజి వర్ధంతిని మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు మచ్చ రమేష్ పట్టణ అధ్యక్షులు దండె రాజయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లాల క్రిష్ణహరి, గౌరవ అధ్యక్షులు గ్యాజంగి రాములు, జిల్లా కార్యదర్శి ఎన్నం మునీందర్, మండల ప్రధాన కార్యదర్శి గాలిపెల్లి రమణయ్య, చేనేత సహకార సంఘం అధ్యక్షులు అనుమండ్ల నర్సయ్య, మండల కార్యదర్శి గాజంగి మల్లేశం, నాయకులు దండె క్రిష్ణ, మహేశుని మల్లేశం, ఎలిగేటి తిరుపతి, ఎన్నం మనోహర్, దూస రాము, స్వర్గం శ్రీనివాస్, పెంటి భూమయ్య, పొరండ్ల నితీష్, కొక్కుల రాంమోహన్, భోగ హరికిషన్, దూస రమేష్, దండె లింగయ్య, బొద్దుల శ్రీనివాస్, అలుస లక్ష్మినారాయణ, వల్లాల నాగేష్, కస్తూరి శ్రీదర్, కళ్యాణపు శ్రీనివాస్, గాలిపెల్లి కనుకయ్య, పచ్చానూరిఆంజనేయులు, బిల్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కెజిబిపి పాఠశాలలో పోషణమాసం


చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులకు గంగాధర ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణమాసం కార్యక్రమాన్ని నిర్వహించి పౌష్టికాహారంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎసిపిడిఒ సౌందర్య, సూపర్‌వైజర్ రమాదేవి, ఆయుష్ వైద్యులు ప్రేమ్‌కుమార్‌లు మాట్లాడుతూ యుక్త వయస్సులో ఉన్న బాలికలు పౌష్టికాహారాన్ని తీసుకుంటే అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కావని అన్నారు. బాలికలు రక్తహీనతకు లోనుకాకుండా ఉండాలంటే పౌష్టికాహారాన్ని తప్పకుండా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా పాఠశాల ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సహస్ర దీపాలంకరణతో లంబోదరుడు

గంగాధర ప్రభాతవార్త:



గంగాధర మండలంలోని మధురనగర్ చౌరస్తాలో గల అవిజ్ఞ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం గణనాథునికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పార్వతి తనయుణ్ణి సహస్ర దీపాలతో అలంకరించగా దీపాల కాంతులతో ఆ గణనాథుడు భక్తులకు దర్శనమిచ్చాడు. అనంతరం భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# రాజన్న ఆలయ నిధుల మళ్లింపు జీవోను వెనక్కి తీసుకోవాలి

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం నుంచి కామారెడ్డి జిల్లాలోని దేవాలయాల అభివృద్ధికి ఐదు కోట్ల నిధులు కేటాయించాలన్న జీవోను వెంటనే రద్దు చేయాలని, సిఎం వైఖరికి నిరసనగా ఈ నెల 23వ తేదీన వేములవాట పట్టణం బంద్‌కు పిలుపునిచ్చామని బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామక్రిష్ణ అన్నారు. వేములవాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ కామారెడ్డి నియోజక వర్గం నుంచి పోటీ చేస్తున్నందున, అక్కడ లబ్ధి పొందేందుకు ఐదు కోట్ల నిధులను కేటాయిస్తామన్న నిర్ణయాన్ని మార్చుకోవాలని హెచ్చరించారు. దేవాదాయ శాఖ అధికారులకు సంబంధం లేకుండా జీవోలను విడుదల చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. గతంలో వేములవాడలో కెసిఆర్ పర్యటించినప్పుడు తన పెళ్లి ఇక్కడ జరిగిందని, రాజన్న ఆలయ అభివృద్ధికి ఏటా వంద కోట్లు ఇస్తామని, హామీ ఇచ్చి మోసం చేశారని అన్నారు. వేములవాడకు వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. రాజన్న ఆలయ అభివృద్ధికి కేటాయించిన డబ్బులు ఇవ్వాలని, ఎలక్షన్లు దృష్టిలో పెట్టుకొని, రాజన్న ఆలయం నుంచి




డబ్బులు తీసుకుపోతే ఊరుకునేది లేదని, జీవోను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్‌చేశారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షులు సంటి మహేష్, రూరల్ మండల అధ్యక్షులు జక్కుల తిరుపతి, నాయకులు అన్నారం శ్రీనివాస్, గొడిశెల శ్రీనివాస్, అనిల్ తదితరులున్నారు.

## వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజన్న ఆలయం ముందు సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత దక్షిణ కాశీగా పేరొందిన రాజరాజేశ్వర స్వామి ఆలయానికి ఏట వంద కోట్లు ఇస్తామని మాటలు చెప్పి మరిచిన కెసిఆర్ ఈ రోజు కామారెడ్డిలో కెసిఆర్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నందున వేములవాడ రాజరాజేశ్వర సొమ్మును ఐదు కోట్లను కామారెడ్డి జిల్లాకు మళ్లించడాన్ని వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ పక్షాన ఖండిస్తున్నామని అన్నారు. రాజన్న ఆలయాన్ని డెవలప్‌మెంట్ చేయాల్సిందిపోయి వేరే జిల్లాకు గతంలో 50లక్షలు ఇంద్రకరణ్ రెడ్డి నిర్మల్ జిల్లాకు తీసుకెళ్లారని ఆరోపించారు. ఇప్పుడు ఐదు కోట్ల రూపాయలను రాజన్న సాక్షిగా జీవో విడుదల చేయడం జరిగిందని, ప్రభుత్వం ఏది అయితే జీవోను వెంటనే రద్దు చేసుకోవాలని డిమాండ్‌చేశారు. టెంపుకు సంబంధించిన ఆదాయాన్ని వేములవాడకు సంబంధించిన పరిసరాల అభివృద్ధికి వాడాలని చెప్పి రాజన్న సాక్షిగా ఇచ్చిన హామీలు



నెరవేర్చలేదని, ఇప్పటికే కెసిఆర్ రాజన్నకే శటగోపం పెట్టిన నాయకుడు ఎవరైనా ఉన్నారంటే కెసిఆర్ మాత్రమేనని, రాజన్నను మోసం చేసిన, రాజన్న సొమ్మును తింటే పుట్ట గతులు ఉండవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య, పాత సత్యలక్ష్మి, వస్తాదు కృష్ణ, దూలం భూమేష్ గౌడ్, బొజ్జ భారతి, కోలకాని రాజు, సాబీర్, వనపర్తి శంకర్ తదితరులున్నారు

# కవిత పోరాటం ఫలితంగా మహిళలకు సువర్ణావకాశం

**- రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పోరాటం ఫలితంగా మహిళలకు సువర్ణావకాశం దక్కిందని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు. చట్ట సభలలో మహిళలకు రిజర్వేషన్లు కావాలన్నది ఈనాటి కోరిక కాదని, ఇది మూడు దశాబ్దాలుగా నలుగుతున్న సమస్యని పేర్కొన్నారు. ఆకాశంలో సగమైన మహిళలకు చట్ట సభలలో మాత్రం సరి అయిన ప్రాతినిధ్యం లభించకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. ఒక దశాబ్దం కింద కాంగ్రెస్ పార్టీ వారు తూతూ మంత్రంగా మహిళా రిజర్వేషన్ల బిల్లును రాజ్యసభలో ప్రవేశ పెట్టారని, ఆ తరువాత మహిళా రిజర్వేషన్లు అన్నది కేవలం నినాదాలకే పరిమితమై పోయిందని, ఈ అంశాన్ని భుజానికెత్తుకున్న తెలంగాణ ముద్దుబిడ్డ బిఆర్ఎస్ పార్టీ నాయకురాలు, ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లు వెంటనే కల్పించాలని నినదించారని, లోక్ సభలో పలు మార్లు ఈ అంశాన్ని లేవనెత్తారని, అంతేగాక, ఈ అంశంపై ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో ఒక రోజు నిరాహార దీక్ష చేశారని గుర్తు చేశారు. మహిళలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు దక్కేదాకా విశ్రమించేది లేదని గర్జించారని, ఆమె పోరాటానికి గుర్తింపు లభించిందని, దేశంలోని 18 పార్టీలు ఆమెకు ఈ సమస్య మీద సంఘీభావం ప్రకటించాయని అన్నారు. మహిళా రిజర్వేషన్ల కోసం కవిత



చేసిన నిరంతరం పోరాటంతో మోదీ ప్రభుత్వానికి కనువిప్పు కలిగిందని, పార్లమెంట్ ఉభయ సభలతో బిల్లు పెట్టి, హడావుడిగా పాస్ చేయిస్తున్నారని, ఈ బిల్లు పాసైతే తప్ప తమకు మనుగడ లేదని గ్రహించిన మోడీ సర్కారు గత్యంతరం లేని పరిస్థితుల్లో కవిత డిమాండ్‌కు తలొగ్గిందని పేర్కొన్నారు. కవిత చొరవకు, ధైర్యానికి, పట్టుదలకు తెలంగాణ ప్రజలే కాక యావత్తు భారత దేశ మహిళా లోకం ఆమెకు నీరాజనాలు పడుతున్నారని అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లోకల్వకుంట్ల కవితను కోలేటి దామోదర్ కలిసి అభినందనలు తెలిపారు.

## ఈ నెల 23న వేములవాడ బంద్‌ను విజయవంతం చేయండి

**- రాజన్న ఆలయ నిధుల మళ్లింపు వెంటనే ఆపాలని జెఎసి బంద్‌కు పిలుపు**

వేములవాడ, ప్రభాతవార్త.

ఈ నెల 23న వేములవాడ బంద్‌ను విజయవంతం చేయాలని జెఎసి కన్వీనర్ తిరుమల గౌడ్ పిలుపునిచ్చారు. వేములవాడ పట్టణం తిరుమల గౌడ్ నివాసంలో అఖిల పక్షం నాయకుల సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం నిధుల నుంచి కామారెడ్డికి ఐదు కోట్ల రూపాయలు మళ్లించడాన్ని నిరసిస్తూ ఈ బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. వాణిజ్య, వ్యాపార సంఘ నాయకులు, షాప్ యాజమానులు అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్,



బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామక్రిష్ణ, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పులి రాంబాబు గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బీఎస్పీ పట్టణ అధ్యక్షుడు నాగరాజు, అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షులు పెంట రాజు, సిపిఐ నాయకులు కడారి రాములు, సిఐటియు నాయకులు గుర్రం అశోక్ తదితరులున్నారు.




## చందుర్తిలో వాహనాల తనిఖీ

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలో ఎస్ఐ సిరిసిల్ల అశోక్ ఆధ్వర్యంలో గురువారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ చేసినట్లు తెలిపారు. లైసెన్స్‌లు లేకుండా వాహనాలు నడపవద్దని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపటం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలుంటాయని తెలిపారు. సురక్షిత ప్రయాణం కోసం ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నియమ, నిబంధనలను పాటిస్తూ వాహనాలు నడపాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## రాజన్న ఆలయ నిధులు మళ్లింపు నిలిపివేయాలి

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.



కామారెడ్డి నియోజక వర్గానికి వేములవాడ రాజన్న ఆలయానికి చెందిన 5 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయాలని ప్రభుత్వం జారీ చేసిన జీవోను వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మీడియాతో ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ కామారెడ్డి నుంచి పోటీ చేస్తుండటంతో ముందస్తుగా రాజకీయం మొదలు పెట్టాడని ఎద్దేవ చేశారు. ఏటా వంద కోట్లు రాజన్న ఆలయానికి ఇస్తామన్న సిఎం కెసిఆర్, ఇక్కడి నుంచే నిధులను తీసుకెళ్లడం సిగ్గుచేటని అన్నారు. ప్రభుత్వం వెంటనే రాజన్న ఆలయ నిధుల మళ్లింపుపై నిర్ణయాన్ని మార్చుకోవాలని, లేని యెడల అఖిల పక్షం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో పట్టణ అధ్యక్షులు సంద్రగిరి శ్రీనివాస్, అర్బన్ మండల అధ్యక్షుడు పెల్లి కనకయ్య, పాత సత్యలటక్ష్మి, కూరగాయల కొమురయ్య, కనికరపు రాకేష్, చిలుక రమేష్, వస్తడ్ కృష్ణ, తుమ్ మధు తదితరులు పాల్గొన్నారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో మాక్ ఎలక్షన్స్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పెద్దపల్లిలోని గాయత్రి విద్యానికేతన్‌లో గురువారం విద్యార్థినీ, విద్యార్థులకు తమ తరగతి లీడర్‌ను ఎన్నుకునేందుకు నమూనా ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికలు అంటే ఏమిటి, వాటి నిర్వహణ విధానం, తదితర ఎన్నికల ప్రక్రియ గురించి అవగాహనను విద్యార్థులకు కలిగించాలనే ఆలోచనతో విద్యార్థులు వారి వారి క్లాస్ లీడర్‌ను ఎన్నుకునే విధంగా పాఠశాల ఆవరణలో నమూనా ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికలలో సుమారుగా 450 మంది విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని తమ ఓటు హక్కును తొలిసారిగా వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులు తమకు ఓటింగ్, ఎన్నికల ప్రక్రియ పట్ల అవగాహన కల్పించడానికి ఈ నమూనా ఎన్నికలను నిర్వహించిన యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎలక్షన్‌ను విజయవంతంగా నిర్వహించడానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజీయుద్దీన్, పిఈటిలు నవీన్, స్రవంతి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

## - రాష్ట్రమంత్రి కొప్పుల ఈశ్వర్

మంథని - ప్రభాతవార్త

రాష్ట్రంలోని మధ్యాహ్నభోజన కార్మికుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషిచేస్తానని రాష్ట్ర సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. గురువారం మంథని పట్టణానికి వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి వచ్చిన సందర్భంగా మధ్యాహ్నభోజన కార్మికులు సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్ ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నభోజన కార్మికుల సమస్యలను బూడిద గణేష్ మంత్రికి వివరించారు. మధ్యాహ్నభోజన కార్మికులకు 6నెలల నుండి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని వంట గదులు సక్రమంగా లేకపోవటంతో కట్టెల పొయ్యిమీద వంట చేయాల్సి వస్తుందని దీనితో కార్మికుల కంటి చూపుపైన ప్రభావం పడుతుందన్నారు. అదేవిధంగా పెరుగుతున్న ధరలకు అనుకూలంగా మెస్‌ఛార్జీలు పెంచాలన్నారు. దీనిపైన స్పందించిన మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన



కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషిచేస్తామని వారికి హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నభోజన వర్కర్స్ యూనియర్ అధ్యక్షురాలు రాజేశ్వరి, ప్రధానకార్యదర్శి వసంత, కార్మికులు జ్యోతి, శంకరమ్మ, భాగ్యలక్ష్మి, సిఐటియు నాయకులు ఇరుగురాళ్ల ప్రసాద్, బాపు, రవి తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## మంథని ప్రాంత ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

మంథని - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గ ప్రజలు గణపతి దేవుని ఆశీస్సులతో సుఖసంతోషాలతో సంతోషంగా ఉండాలని మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం పట్టణంలోని పోచమ్మవాడలోని వినాయక మండపాలను ఆయన దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సులతో అందరు సంతోషంగా ఉండాలన్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ అద్యక్షుడు అయిలి ప్రసాద్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి,నాయకులు లైశెట్టి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

మంథని - ప్రభాతవార్త

తొలిదశ తెలంగాణ పోరాట యోదుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడులను గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు క్యాంపు కార్యలయంలో కాంగ్రెస్ నాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సమాజానికి కొండా లక్ష్మణ్‌బాపూజీ చేసిన సేవలను వారు కొనియాడారు. బాపూజీ తన జీవితం అంతా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పోరాట చేశాడన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెలుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, వర్కింగ్ ప్రసిడెంట్ బూడిద శంకర్, జిల్లా కిసాన్ సెల్ చైర్మన్ ముస్కుల



సురేందర్‌రెడ్డి, డిసిసి అదికార ప్రతినిధి ఇనుముల సతీష్, మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, సింగిల్‌విండో డైరక్టర్ రావికంటి సతీష్, నాయకులు పేరవేన లింగయ్యయాదవ్, మంథని సత్యం, మాచిడి రవితేజగౌడ్, మైనార్టీ కార్యదర్శి జమీల్‌అహ్మద్, రాం రాజశేఖర్, మద్దెల రాజయ్య, పెంటరి రాజు, నాగుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి అండగా బిఆర్ఎస్

ముత్తారం, ప్రభాతవార్త.



కార్యకర్త కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంద ముత్తారం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్ అన్నారు. ముత్తారం మండలం కేశనపల్లి గ్రామానికి చెందిన మంథని రాజేంద్ర ప్రసాద్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా, ఆ కుటుంబాన్ని ముత్తారం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు నూనె కుమార్ ఆధ్వర్యంలో గురువారం పరామర్శించారు. ముందుగా మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. అనంతరం వారి కుటుంబానికి నాయకులు 15వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి రామగళ్ల పోచమ్మ మధూకర్, ఉప సర్పంచ్ స్వప్న బాలు, వార్డు సభ్యులు చుంచు రమేష్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు మంథని సతీష్, సీనియర్ నాయకులు చొప్పరి శివయ్య, కల్వచర్ల మొగిలి, సారయ్య, చిందం సదానందం, బండి రాజు తదితరులున్నారు.

## మంథని పట్టణంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి కొప్పుల

మంథని - ప్రభాతవార్త

మంథని మున్సిపల్ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. గురువారం జిల్లా పరిషత్తు చైర్మన్ పుట్ట మధుతో కలసి ఆయన మున్సిపల్ పరిధిలోని బోయినిపేటలోని బొక్కలవాగు మీదు రూ. 6కోట్లతో రోడ్డుడ్యాం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అదేవిధంగా బొక్కలవాగు కరకట్టపైన నిర్మించి సిసి రోడ్డును. సెంట్రల్ లైటింగ్‌సిస్టమ్స్‌ను ప్రారంభించారు. పవర్‌హౌజ్‌కాలనిలో రజకులకోసం ఎలక్ట్రానిక్ పద్ధతిలో నిర్మించే ధోభీఘాట్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రభుత్వ హైస్కూల్ నూతన భవనాన్ని ప్రారంభించారు. స్థానిక పోస్టాఫీసు వద్ద మాజీ ఎమ్మెల్యే గులుకోట శ్రీరాములు విగ్రహాన్ని, అంబేడ్కర్ చౌరస్తాలో కొండా లక్ష్మణ్



బాపూజీ విగ్రహలను అవిష్కరించారు. ఈ కార్యక్రమలో భూపాలపల్లి జడ్పీ చైర్మన్ శ్రీహర్షిణి, మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్‌చైర్మన్ ఆరెపల్లి కుమార్, ఎంపిపి కొండ వంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండలపార్టీ అద్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్‌తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## 108 నైవేద్యాలతో గణనాథునికి ప్రత్యేక పూజలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



వినాయక నవరాత్రి ఉత్సవాలటను పురస్కరించుకొని గురువారం సింగరేణి ఆర్జీ 2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీ బంగ్లా ఏరియాలో ఏర్పాటు చేసిన గణనాథునికి ఏరియా సేవా అధ్యక్షురాలు మాలతి సూర్యనారాయణ 108 నైవేద్యాలతో గణనాథునికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. వేదపండితులు శ్రీ జగన్నాథ చార్యులు స్వామివారికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, 108 నైవేద్యాలతో స్వామివారికి నివేదక చేసి, శేష ప్రసాదాలను భక్తులకు పంచారు. వినాయక నవరాత్రి విశేషాలను వివరించి, స్వామివారి కృపా కటాక్షలు భక్తులపై ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మ వెంకటేశ్వర్లు, సుజాత రాజేంద్ర ప్రసాద్, విజయ చంద్రశేఖర్, ప్రభా హరినారాయణ, హారతి, మాధవి, దేవీ తదితరులున్నారు.

## లక్కారంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని లక్కారం గ్రామంలో గురువారం ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. సర్పంచ్ అత్తె లలిత చంద్రమౌళి అధ్యక్షతన ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు ఆధ్వర్యంలో ఈ మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు గ్రామంలోని 89 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, వివిధ వ్యాధులను గుర్తించారు. ఇందులో నుంచి కొందరి వద్ద రక్త నమూనాలు సేకరించి, ల్యాబ్‌కు పంపించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని, ప్రతీ ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పిలు దీప్తి, లావణ్య, పిహెచ్ఎన్ లలిత, స్టాఫ్ నర్స్ సునీత, సూపర్ వైజర్ వీరేష్, పశుల శ్రీనివాస్, ఎఎన్ఎంలు శోభారాణి, ఆశాలు రజిత, శశి, కల్పన తదితరులున్నారు.



## గణేష్ ఆశీస్సులతో ప్రజలందరిపై ఉండాలి

చందుర్తి, ప్రభాతవార్త.

గణేష్ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం మల్యాల, నర్సింగాపూర్ గ్రామాల్లో నెలకొల్పిన వినాయక మండపం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, స్థానిక నాయకులతో కలిసి గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గణేష్ ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు పాల్గొన్నారు.

# సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం వీడాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఓసిపి 3 కృషి భవన్ ఆపరేషన్‌లో పని చేసే కార్మికుల సమస్యల పట్ల సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు ఆయన గురువారం కృషి భవన్‌ను సందర్శించి, కార్మికుల సమస్యలను తెలుసుకున్నారు. కార్మికులు చాలా రోజులుగా డంపర్ క్యాబిన్ క్లీనింగ్ చేయడానికి మ్యాన్‌పవర్, వాక్యూమ్ క్లీనర్స్ సరిపడే స్థాయిలో ఏర్పాటు చేయాలని, విండ్ షీల్డ్ క్లీన్ చేయడానికి నీటి సౌకర్యం, ఇంటర్నల్ పార్కింగ్ యార్డులో టాయిలెట్ సౌకర్యం, తాగునీటి సౌకర్యం, రెస్ట్ షెల్టర్, లైటింగ్ పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని ఎన్నిసార్లు కోరిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, 15 రోజుల్లో సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు కొంగర రవీందర్, సోగాల రవీందర్, చల్ల శ్రీనివాస్, ఆకుల రాజయ్య, ఎలకపల్లి సదయ్య, కూర తిరుపతి, కల్లూరి రాజయ్య, లక్ష్మణ్ తదితరులున్నారు.



## అత్యధిక ఏరియర్స్ సాధించిన ఉద్యోగులకు అభినందనలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

11వ వేజ్‌బోర్డులో పెరిగిన వేతనాల యొక్క 23 నెలల ఏరియర్స్ బకాయిల చెల్లింపులలో భాగంగా సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో పని చేస్తున్న ఉద్యోగులలో అత్యధిక రూపాయలు సాధించిన ముగ్గురు ఉద్యోగులను జిఎం ఎల్.వి.సూర్యనారాయణ అభినందించారు. ఈ మేరకు గురువారం జిఎం కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఉద్యోగులకు చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న వారిలో ఓసిపి 3 ఇపి మీర్జా ఉస్మాన్ బేగ్‌కు 6,11,468 రూపాయలు, ఓసిపి 3 ఇపి ఆపరేటర్ మల్లెపల్లి నాగేష్‌కు 5,91,039 రూపాయలు, వకీలుపల్లి ఎల్‌హెచ్‌డి ఆపరేటర్ జార్తి కనకయ్యకు 5,61,649 రూపాయలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి, అధికారుల సంఘం అధ్యక్షులు మధుసూదన్, ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, ఏరియా రక్షణాధికారి బి.రవీందర్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఈ మురళీకృష్ణ, ఎఫ్ఎం ఫైనాన్స్ తిరుపతి రెడ్డి, సీనియర్ సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఓసిపి 3 రక్షణాధికారి భారత్ కుమార్, డివైపిఎం వంశీధర్, నాయకులు జిగురు రవీందర్, లక్ష్మయ్య, సంతోష్, ప్రసాద్, కుమారస్వామి తదితరులున్నారు.



# బలహీన వర్గాల అభివృద్ధి సిఎం కెసిఆర్ లక్ష్యం

### ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

### అర్హులైన ప్రతి ఒక్కరిని అధికారులు గుర్తించాలి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

బలహీన వర్గాల అభివృద్ధి సిఎం కెసిఆర్ లక్ష్యమని ఎమ్మెల్సీ ఎల్.రమణ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ బిఎల్ఎన్ గార్డెన్స్‌లో జగిత్యాల రూరల్ మండలానికి చెందిన 640 మంది గృహలక్ష్మి లబ్ధిదారులకు,అర్బన్ మండలానికి చెందిన 123 మంది గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసిడెంగ్స్ పంపిణీ చేసి,జగిత్యాల రూరల్,అర్బన్ మండలానికి చెందిన 59 మంది ఆడబిడ్డలకు రూ.59 లక్షల విలువగల కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్,ఎమ్మెల్సీ ఎల్.రమణ,జెడ్పిచైర్ పర్సన్ దావ వసంత,లైబ్రరీ చైర్మన్ డా.చంద్రశేఖర్ గౌడ్.అంతకుముందు చెక్కుల పంపిణీకి వచ్చిన అతిథులు కొండా లక్ష్మణ్‌బాపూజీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్సీ ఎల్.రమణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ సొంత ఇల్లు ఉండాలని ముఖ్యమంత్రి తపనలో భాగమే గృహలక్ష్మి అని అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో 4520 డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం చేపట్టడంలో ఎమ్మెల్యే పాత్ర కీలకమన్నారు.కంటి చూపు సమస్య ఉన్న నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందించిన గొప్ప మనసున్న వ్యక్తి ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు.రాష్ట్రంలోనే జగిత్యాల మెడికల్ కాలేజీకి అనుమతి రావడం జరిగిందని,రాష్ట్రఅభివృద్ధిలో విద్యుత్ పాత్ర కీలకమన్నారు.1000కిపైగా గురుకుల పాఠశాలల ఏర్పాటుతో నాణ్యమైన విద్య వసతి,24 గంటల కరెంటు ద్వారానే వ్యవసాయం,పరిశ్రమలలో తెలంగాణ దేశంలోనే ప్రథమస్థానంలో ఉందని అన్నారు.రాష్ట్రం విద్య,వైద్యం,వ్యవసాయంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని అన్నారు.దళితబంధు పథకం ద్వారా దళితుల జీవన విధానంలో మార్పు రాబోతుందన్నారు.బిసి కుల వృత్తుల అభివృద్ధికి లక్ష రూపాయలు ప్రోత్సాహకం అందిస్తున్నామని,కెటిఆర్ కృషితో ఐటీ,ఫార్మారంగంలో దేశంలో అగ్ర భాగాన తెలంగాణ నిలిచిందని,ప్రభుత్వం ఇచ్చేప్రతి పథకాన్ని ఉపయోగించుకొని ఎదగాలని కోరుకున్నారు.జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్సీ కవిత కృషి ఎనలేనిదని అన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో 13 లక్షల మందికి కళ్యాణలక్ష్మి పథకం అమలు అయ్యిందని,స్వంత ఇల్లు నిర్మించుకునే నిరుపేదలకు గృహలక్ష్మి పథకం ఒక వరం అని అన్నారు.కరోనా మహమ్మారి కారణంగానే గృహలక్ష్మి పథకం ఆలస్యం అయ్యిందని అన్నారు.రైతుబంధు,భీమా,24 గంటల కరెంటు,మిషన్ కాకతీయ,రుణమాఫీ వంటి గొప్ప కార్యక్రమాలు చేపట్టి రైతును రాజును చేయడమే లక్ష్యంగా కెసిఆర్ కార్యక్రమాలు చేస్తున్నారని,కొంత మంది అర్హులను రాలేదని తెలిసింది అని వారికి వచ్చేవిధంగా అధికారులు చొరవ చూపాలని,గృహలక్ష్మి నిరంతర ప్రక్రియ అని అన్నారు.దివ్యాంగులకు 4 వేల పెన్షన్ ఇస్తున్న ఏకైకరాష్ట్రం తెలంగాణ మాత్రమేనన్నారు.జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమం కెసిఆర్‌తోనే సాధ్యమని ఆడబిడ్డలు అందరూ కలిసికట్టుగా కెసిఆర్‌ను,ఎమ్మెల్యేను గెలిపించాలని కోరారు.తిన్న రేవు మరకుండా ఆడబిడ్డలు అందరూ కెసిఆర్‌కు మద్దతుగా ఉండాలని కోరారు.లైబ్రరీ చైర్మన్ మాట్లాడుతూ ఇల్లుకట్టి పెళ్లి చేసి చూడాలని గతంలో అనేవారని,పేద మధ్య తరగతి వారికి ఇబ్బంది అని కానీ తెలంగాణ రాష్ట్రంలో ఇల్లు,పెళ్లి రెండు నిరుపేదలకు వరంగా కెసిఆర్ అందిస్తున్నారని అన్నారు.ఆడబిడ్డ పేరు మీద ఇల్లు ఇస్తే కుటుంబానికి భరోసా అని ముఖ్యమంత్రి భావన అని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మహేష్,ఎంపిపిలు ములాసపు లక్ష్మి,రాజేంద్రప్రసాద్,ప్యాక్స్ చైర్మన్లు మహిపాల్‌రెడ్డి,సందీప్ రావు,రైతుబంధు మండల కన్వీనర్ నక్కల రవీందర్‌రెడ్డి,ఎంపిడివోలు రాజేశ్వరి,శైలజారాణి,ఎంపివోలు రవిబాబు ,సలీం,ఆర్‌ఐ ఖాజీం,రెవెన్యూ అధికారులు,సర్పంచ్లు,ఎంపిటిసిలు,ఉప సర్పంచులు,ప్రజా ప్రతినిధులు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.






ధర్మపురి వార్త

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతి వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ చౌరస్తా వద్ద గురువారం ఘనంగా ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దేవనపల్లి చక్రపాణి, సాంబారి రాజేష్‌లు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బిసి వర్గాల కోసం, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు బిసి వర్గాలు ఒక్క తాటిపైకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో యైటింక్లయిన్‌కాలనీ వ్యవస్థాపక అధ్యక్షులు బండారి రాజమల్లు, గౌరవ అధ్యక్షులు గుండేటి ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుర్మ శ్రీనివాస్, మహిళా సంఘం అధ్యక్షురాలు విజయ చంద్రశేఖర్, 5మెన్ కమిటీ సభ్యులు నెల్లి కనకయ్య, ఉపాధ్యక్షులు కూరపాటి ఓదెలు, ఆదేపు శ్రీనివాస్, చిట్టి మహేష్, శ్రీరాముల సత్యనారాయణ, లక్ష్మణ మూర్తి, క్యాతం శ్రీనివాస్, మిట్టపల్లి నాగరాజు, వద్నాల చంద్రయ్య తదితరులున్నారు.

## అక్కినేని పాన్ ఇండియా అవార్డు అందుకున్న గుండేటి రాజేష్



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

అక్కినేని పాన్ ఇండియా అవార్డును యైటింక్లయిన్‌కాలనీకి చెందిన తెలంగాణ నాగార్జున అభిమాన సంఘాల రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండేటి రాజేష్ పలువురు సినీ ప్రముఖుల చేతుల మీదుగా హైదరాబాద్‌లోని ఎల్‌వి ప్రసాద్ ఆడిటోరియంలో బుధవారం అందుకున్నారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా అక్కినేని అభిమాన సంఘాల ఆధ్వర్యంలో తాను చేస్తున్న సేవా కార్యక్రమాలకు గాను తనకు ఈ అవార్డు అందజేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. కాగా అవార్డును ఆయన సినీ దర్శకులు వైవిఎస్ చౌదరి, అక్కినేని నాగ సుశీల ఆయనకు అందజేసినట్లు తెలిపారు. తనను ఈ అవార్డుకు ఎంపిక చేయడం పట్ల తెలుగు సినిమా వేదిక కమిటీకి, సినీ నటుడు అక్కినేని నాగార్జునకు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతులకు నూతనంగా రుణాలు అందజేయాలి

- రైతులకు రుణమాఫీ లబ్ది జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు
- నిర్దిష్ట సమయంలో లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి
- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రైతులకు రుణమాఫీ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేసి లబ్ది జరిగేలా చూడాలని,సకాలంలో లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు.గురువారం సమీకృత జిల్లా అధికారుల సముదాయాల సమావేశ మందిరంలో వ్యవసాయ రుణాలు,క్రాప్ లోన్లు,రైతు రుణమాఫీ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ బ్యాంకర్లతో జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటి వరకు లక్షా 20వేల రూపాయల రుణ పరిమితి ఉన్న రైతులకు లక్ష రూపాయల పంట రుణమాఫీ చేశారని తెలిపారు.రుణమాఫీ జరిగిన రైతులకు నూతన రుణాల మంజూరుపై ఎస్ఎల్బిసిలో బ్యాంకర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని,సెప్టెంబర్ చివరి వరకు రుణమాఫీ జరిగిన ప్రతి రైతుకు నూతన రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రుణమాఫీ జరిగిన ప్రతి రైతుకు నూతన రుణం అందే విధంగా యుద్ద ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బ్యాంకర్లకు తెలిపారు.రుణమాఫీ ప్రక్రియకు సంబంధించి సాంకేతిక సమస్యలు కారణంగా లబ్ది పొందని రైతులలో ఇతర బ్యాంకు ఖాతా వివరాలు లభించని జాబితా పంపామని,వ్యవసాయ విస్తరణ అధికారులచే ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి విచారణ పూర్తి చేసి సదరు రైతులకుకూడా రుణమాఫీ అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.అనవసరమైన కారణాలు తెలిపి రైతుల ఖాతాలలో ఉన్న నగదును హోల్డ్‌లో ఉంచకూడదని కలెక్టర్ బ్యాంకర్లకు తెలిపారు.రైతు రుణమాఫీ సంబంధించి చివరి రైతు వరకు లబ్ది చేకూరే విధంగా చర్యలు తీసుకోవాలని,బ్యాంకర్లు వద్ద నుండి గ్రామం వారీగా రుణమాఫీ సమాచారం సేకరించి వ్యవసాయ విస్తరణ అధికారులచే క్షేత్రస్థాయిలో ప్రతిరైతు రుణమాఫీ లబ్ది పొందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ ప్రక్రియలో ధరణి కూడా ఒక భాగమే అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వెరిఫికేషన్ మాత్రమే చేస్తారని, మిగతా వివరాలు బ్యాంకు అధికారులు మాత్రమే తెలుపాల్సి ఉంటుందని ఆమె అన్నారు.ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకట్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి సురేష్,ఎస్సీ కార్పొరేషన్ ఈడి లక్ష్మినారాయణ, వ్యవసాయ అధికారులు, బ్యాంకు అధికారులు,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తొమ్మిదేళ్ల పాలనలో 60ఏండ్ల అభివృద్ధి చేసిన కేసీఆర్

- గృహలక్ష్మి లబ్దిదారులకు ప్రోసిడింగ్‌లు అందించిన మంత్రి ఈశ్వర్



**మంథని - ప్రభాతవార్త :** సమైఖ్య రాష్ట్రంలో పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలకే ఏమాత్రం న్యాయం చేయలేదని తెలంగాణ రాష్ట్రం సాధించిన తరువాత 9సంవత్సరాల్లో రాష్ట్రంలో 60ఏండ్ల అభివృద్ధి సాధించిందని రాష్ట్ర సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. గురువారం మంథని పట్టణంలోని ఎస్ఎల్బి ఫంక్షన్ హాల్‌లో మంథని డివిజన్‌లోని నాలుగుమండలాలకు చెందిన గృహ'లక్ష్మి పథకం లబ్దిదారులకు ఆయన జడ్పీచైర్మన్ పుట్ట మధుతో కలసి ప్రొసిడింగ్ పత్రాలను అందించారు. ఈ సందర్బంగా ఆయన మాటా్లడుతూ గృహలక్ష్మి పథకంలో భాగంగా పెద్దపల్లి జిల్లాలో 25వేల ఇండ్లను మంజూరు చేయటం జరిగిందని దీనికోసం రూ. 2.50లక్షల కోట్లు మంజూరు చేయట జరిగిందన్నారు. అదేవిధంగా మంథని డివిజన్‌లో 1500ఇండ్లు మంజూరు కాగా వీటికి రూ. 40కోట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. విడుతల వారిగా ఇండ్లు లేని నిరుపేదలకు అందరికి బిఆర్ఎస్ ప్రభుత్వం గృహలక్ష్మి పథకం కింద ఇండ్లు మంజూరు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో పేదల సంక్షేమం మరిచిపోయిందని కేవలం నాయకులు మాత్రమే అభివృద్ధి చెందారని ఆయన అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అమలకు వీలుకానివి మ్యానిఫెస్టోలో పెట్టారని వీటిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు మేలు జరిగిందన్నారు. రైతులకోసం ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, రైతుబంధు, రైతు బీమా, రుణమాఫీ లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న నాడు కేవలం రూ.200 పెన్షన్ ఇచ్చారని నేడు కెసిఆర్ ప్రభుత్వం రూ.3వేలు అందిస్తుందని తెలిపారు. అన్నివర్గాల సంక్షేమమే కెసిఆర్ ద్యేయంగా పనిచేస్తున్నారని రాబోయే రోజుల్లో ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలన్నారు. జడ్పీ చైర్మన్ పుట్ట మదు మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో కాం గ్రెస్ హాయంలో ఏలాంటి అభివృద్ధి జరుగలేదన్నారు. స్థానికంగా లేనివారు ఏలాంటి అభివృద్ధి చేయరన్నారు. తనను ఎమ్మెల్యేగా చేస్తే హైదరాబాద్‌లో చదువుకునే విద్యార్థులకు ఉచిత హాస్టల్ సదుపాయాన్ని కల్పిస్తామన్నారు. అదేవిధంగా గృహలక్ష్మి పథకం కింద ఇల్లు మంజూరైన వారికి ఇంటినిర్మాణం పూర్తి అయ్యేవిధంగా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్ ఖాన్, ఆర్డీవో హనుమ నాయక్, భూపాలపల్లి జడ్పీచైర్మన్ జక్కు శ్రీహర్షిణీ, తాహసీల్దార్ రాజయ్య,తో పాటు డివిజన్‌లోని ఎంపిపిలు, జడ్పీటీసీలు, సింగిల్‌విండో చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లతో పాటు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రాబోవు ఎన్నికల నిర్వహణకు అధికారులు సిబ్బంది సన్నద్దంగా ఉండాలి

- గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్టమైన భద్రతా ఏర్పాటు చేయాలి
- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్



**సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :** రాబోవు ఎన్నికల నిర్వహణకు గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జిల్లా పోలీస్ యంత్రంగం సన్నద్దం ఉండాలని అని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అధికారులకు సూచించారు.గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ రాబోవు ఎన్నికల సందర్భంగా జిల్లాలో పోలీస్ అధికారులకు సిబ్బందికి ఎన్నికల నియమవళి మీద వారి సందేశాలు నివృత్తి చేయడానికే శిక్షణ కార్యాక్రమం ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. పెండింగ్ లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరానికి కృషి చేయాలని పోలీస్ అధికారులను అదేశించారు. అదికారులు క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తు నైపుణ్యంతో కూడి దర్యాప్తు కొనసాగించాలని అన్నారు. జిల్ల వ్యాప్తంగా అరు చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, వల్నరబుల్ పోలింగ్ ప్రాంతాలు గుర్తింపు పట్ల స్పష్టత ఉండాలని ఎన్నికల నిర్వహణలో నామినేషన్ దాఖలు ప్రచారం పోలింగ్ రోజు వరకు తదితర అంశాలపై చేపట్టే ప్రణాళిక తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు విఘూతం కలిగించే వారి జాబిత సిద్దం చేసి వారికి కౌన్సిలింగ్ నిర్వహించి సంబంధిత అధికారులు ముందు బైండోవర్ చేయాలని అన్నారు. మద్యం,గంజాయి, డబ్బు,గుడంబా రవాణాతో పాటు బెల్ట్ షాపులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛానియ సంఘటన జరగకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని గణేష్ మండపంను జియె ట్యాగింగ్ చేయాలని సూచించారు. నిమజ్జనం ఊరేగింపు వెళ్లే సమయంలో ట్రాపిక్ అంతరాయం ఏర్పడకుండా రూట్ మ్యాప్ సిద్దం చేసుకోవాలని అధికారులకు తెలిపారు. గణేష్ మండపాలను అధికారులు బ్లూ కోల్ట్ సిబ్బంది తరచు తనిఖీ చేయాలని అన్నారు.సాంకేతిక పరిజ్ఞనాన్ని ఉపయెగించుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించిన 22 మంది అధికారులు,సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో డిఎస్పి ఉదయ్ రెడ్డి, నాగ్రేంద చారి, అధికారులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీలను ప్రారంభించిన
# మంత్రి గంగుల, ఎమ్మెల్యే రసమయి





**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలలో కరీంనగర్ జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్‌ను గురువారం రాష్ట్ర బిసీ సంక్షేమ శాఖ, పౌరసరాఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్,మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గార్లు ప్రారంభించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మానసికంగా ఉంటే చదువుల్లో రాణించవచ్చని అందుకే విద్యార్థులకు ఎంతో అవసరమన్నారు. చదువు లేక ఎన్నో బీసీ కులాలు వునకపడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు 15 గురుకులాలు మాత్రమే ఉండేవని,తెలంగాణ రాష్ట్రం వచ్చాక 337 పాఠశాలల సంఖ్య పెరగడం చాలా సంతోషం అన్నారు.బీసీలకు దేశంలో రెండే రెండు అగ్రికల్చర్ కళాశాలలు ఉన్నాయని అందులో ఒకటీ వనపర్తి,రెండోది కరీంనగర్ లో మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు.అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యమని మంత్రి గంగుల కమలాకర్ ,ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కని శ్రీవాణి,యంపీపీ కేతతిరెడ్డి వనితా దేవేందర్ రెడ్డి, విద్యార్దులు తదతరులు పాల్గొన్నారు.

## గడువు తేదిలోగా సిఎమ్మార్ చెల్లింపులు పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ బిఎస్ లత



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** గడువు తేదిలోగా సిఎమ్మార్ చెల్లింపులు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ బిఎస్ లత అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా అధికారుల సముదాయల భవనంలోని సమావేశం మందిరంలో వానాకాలం 2021-22, యాసంగి 2021-22, వానాకాలం 2022-23కి సంబంధించిన సిఎమ్మార్ చెల్లింపులో పురోగతి తక్కువ ఉన్న రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం 2022-23 సిఎమ్మార్ చెల్లింపులలో పురోగతి తక్కువగా ఉన్నందున ప్రభుత్వం నిర్దేశించిన 30.09.2023 గడువు తేదిలోగా సిఎమ్మార్ చెల్లింపులు పూర్తి చేయాలని,వానాకాలం 2021-22,యాసంగి 2021-22.సీజన్‌లకు సంబంధించిన బకాయిలు త్వరితగతిన చెల్లించాలని ఆదేశించారు. తదుపరి దీనికి సంబంధించి పౌరసఫరాల క్షేత్రస్థాయి సిబ్బందికి రోజువారి లక్ష్యం ప్రకారం వారి పరిధిలోని మిల్లుల నుండి సిఎమ్మార్ డెలివరీలు చేయించాలని, ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అలానే ఎఫ్‌సిఐ అధికారులు సిఎమ్మార్ గోడౌన్‌లలో అవసరమైన స్థలాన్ని ఏర్పాటు చేయాలని, ఎస్‌డబ్ల్యూసి వారు గోడౌన్‌నకు వచ్చు స్టాక్స్ దిగుమతి చేసుకొనుటకు సరిపడు హమాలీలను సమకూర్చుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరా అధికారి, జిల్లా మేనేజర్ పౌరసరాఫరా సంస్థ ఇంచార్జీ సి.వెంకటేశ్వర్‌రావు, నాయాబ్ తహశీల్దార్లు పౌరసరఫరా క్షేత్రస్థాయి సిబ్బంది, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

